ఈనాడు తూర్పుగోదావరి

గురువారం 31 ఆగస్టు 2017 •• 16 పేజీలు

ఎవరి ధీమా వారిది

- కాకినాడ ఎన్నికల ఫలితాలపై తెదేపా, వైకాపా విశ్లేషణ
- మేయర్ పీఠం మాదే అంటున్న అధికార పార్టీ నేతలు
- ఓట్ల లెక్కింపు రేపు
- డివిజన్ల వారీగా జోరుగా పందేలు



ఓట్ల లెక్కింపునకు చేపడుతున్న ఏర్పాట్లు



రంగరాయ వైద్యకళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూం వద్ద బందోబస్తు

ఈనాడు, కాకినాడ

కాకినాడ నగరపాలక ఎన్నికలు ఉత్కంఠగా జరగడంతో ప్రస్తుతం అందరి దృష్టి ఫలితాలపైనే కేంద్రీకృతమైంది. మంగళవారం జరిగిన ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపును శుక్రవారం చేపట్టనున్నారు. ఎన్నికల్లో ఏ పార్టీ విజయం సాధిస్తుందన్నది చర్చనీయాంశంగా మారింది. పోలింగ్ అనంతరం డివిజన్ల వారీగా ప్రధాన పార్టీల బలాలు, బలహీనతలను బేరీజు వేసుకోవడంలో రాజకీయ వర్గాలు నిమగ్నమయ్యాయి. మరో వైపు ఈ ఎన్నికల ఫలితాలపై బెట్టింగులు అధికంగా సాగుతున్నాయి. కాకినాడలోని రంగరాయ **(మిగతా 7లో)**

వినియోగదారులకు షాకిస్తున్న మీటర్లు

3లో

ఓటు గల్లంతైందని ఆత్మహత్యాయత్నం

13లో

విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములవ్వాలి

7లో



డొంకరాయి జలాశయం నుంచి రెండు గేట్ల ద్వారా విడుదల చేసిన నీరు

పెరుగుతున్న నీటిమట్టాలు

- ప్రమాద స్థాయికి చేరువలో డొంకరాయి జలాశయం
- విద్యుదుత్పత్తికి తొలగిన ఆటంకాలు

గోదావరికి వరద తాకిడి

సముద్రంలోకి 2,59,283 క్యూసెక్కుల నీటి విడుదల

7లో

CLASSIFIEDS

AGRIBUSINESS

మెట్ట ప్రాంత సేద్యానికి శక్తివంతంగా పనిచేసే కర్షక స్మార్ట్ గేర్ వీడర్ (డీజిల్ మినీ టిల్లర్) 50% ప్రభుత్వ సబ్సిడీపై పరిమిత ఫండ్స్ ఉండగానే మీ దగ్గర్లో ఉన్న ఉద్యాన మరియు వ్యవసాయ అధికారులను వెంటనే సంప్రః రత్నం ఇంజినీర్స్, RJY. 98491 42903, 98492 25736, 0883-2429161.

BUSINESS SERVICES

BUSINESS OFFER

RK లక్ష్మీబాలాజీ పేపర్ ప్రొడక్ట్స్, జంగారెడ్డిగూడెం. మా వద్ద పేపర్ ప్లేట్స్, బఫే ప్లేట్స్, టేబుల్ రోల్స్ రామెటీరియల్ మిషనరీ లభించును. ✆ 92467 48697, 08821 224631.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. రాజమండ్రి, సెల్: 90302 68788.

GST సువిధ కేంద్రాలు: భారత ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న GST సువిధ కేంద్రాలను జిల్లా, మండలాలవారీగా ఏర్పాటు చేయుటకు ఫ్రాంఛైజీలు కావలెను. ✆ 79015 21499, 98484 21258.

IIFD & JNFAU గుర్తింపుగల ప్రముఖ ఫ్యాషన్ డిజైనింగ్ ఇనిస్టిట్యూట్ ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలో ఫ్రాంఛైజీల కొరకు సంప్రః 79015 21499, 98484 21258.

అద్భుత వ్యాపార అవకాశం. అధిక ఆదాయం, ఎటువంటి పెట్టుబడి లేకుండా గృహిణులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, F/P Time చేసుకోవచ్చు. ✆ 99592 05408. Kkd.

EDUCATION

Bharathair University MBA, MCA, M.Sc., (CS & IT), M.A, M.Com., M.Sc.(All Sub) Ph.D, M.Phil, B.Tech, M.Tech, LLB, Diploma, ITI, B.A., B.Com., BBA, BCA, B.Sc.,(CS & IT) B.Lisc, Mlisc, Clise, 10th, Inter. Noble Institute of Education. Training Collage Center, Rajahmundry-01. 0883-2436376, 80083 03655

CERTIFICATION FOR Private Jobs Exams in Nov/Dec, 10th, Inter, ITI, Degree, PG, Polytechnic, B.Tech, M.Tech, Paramedical, Agriculture, Textile Cources. Cont: Abdul Gafhoor, Rjy. Cell: 80999 09697.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్రః 96030 55647,79953 92747.

PROFESSIONAL SERVICES

మొబైల్ ఫోన్ సర్వీసింగ్ ఇనిస్టిట్యూట్. సెల్‌ఫోన్ హార్డ్‌వేర్ & సాఫ్ట్‌వేర్‌పై ప్రాక్టికల్స్‌తో. SS సర్వీసెస్, మామిడిపళ్ల మార్కెట్, Rjy, ✆ 90590 51333, 85550 39486.

PEOPLE CARE

OLD AGE HOME

చేయూత హోంకేర్ & ఓల్డేజ్‌హోమ్ వృద్ధులకు, మంచాన ఉన్నవార్కి 24 గం॥ నర్సులు, ఆయాలు, అటెండర్స్‌తో సేవలు & మీ ఇంటి వద్దకే సేవలు. ✆ 89779 27555, 94936 36855.

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355.

REAL ESTATE

HOUSE FOR SALE

ధవళేశ్వరం, కాటన్‌పేట, సాయిప్రియాంక గార్డెన్స్ రోడ్‌లో 198 చ॥గ॥ల్లో డూప్లెక్స్ బిల్డింగ్ E&W రోడ్ ఫేసింగ్, అన్నివసతులతో అమ్మకమునకు కలదు. Cell: 96766 55559.

PLOT FOR SALE

ఫ్లాష్... ఫ్లాష్... RJY నన్నయ్య యూనివర్శిటీకి అతి దగ్గరలో 50 వేలు కట్టి ప్లాటు రిజిస్ట్రేషన్ చేయించుకోండి. మిగిలిన పేమెంట్ నెలనెలా కట్టుకునే సువర్ణావకాశం. M.N.Rao. ✆ 93901 15555, 73829 28298.

గోదావరి గార్డెన్స్ 30 ఎ॥ల లేఅవుట్‌నందు 120 చ॥గ॥ల ఇంటిస్థలం చ॥గ॥ 1కి రూ.3,800/- లకే పూర్తి డెవలప్‌మెంట్‌తో ఎయిర్‌పోర్ట్‌కి అతి చేరువుగా కేవలం 2,50,000లకే స్పాట్ రిజిస్ట్రేషన్. ఆపై E.M.I. పద్ధతిలో చెల్లించవచ్చు. 6 సం॥లు ఫ్రీ మెయింటెనెన్స్ ద్వారా తిరిగి ఆదాయం పొందే అవకాశం. ✆ 92466 44806, 77940 16946.

VUDA PLOTS FOR SALE
వైజాగ్‌లో అచ్యుతాపురం జంక్షన్ మెయిన్‌రోడ్డులో Gated Community VUDA అప్రూవ్డ్ Plots with Bank Loan తో అమ్మకానికి కలవు.
Spot Registration
✆ 9491004567

కాకినాడ అర్బన్, సాంబమూర్తినగర్ 2వ వీధిలో W/F, 100 చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలదు. Contact Cell: 79812 86602, 83410 50830.

మోరంపూడి, దివాన్‌చెరువు, రాజానగరం నందు ఇండ్ల స్థలములు 165, 200, 220, 240, 267 గ॥ బ్యాంకు లోన్ సదుపాయంతో సువర్ణభూమి లే-అవుట్ నందు అమ్మకానికి కలవు. ✆ 90005 72238, 89777 76060.

ఫ్లాష్... ఫ్లాష్... Rjy GUDA (గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) పరిధిలో కాబోయే Smart City 6 Lines హైవే (NH-16)కి GIET/GSL మెడికల్ కాలేజ్/ నన్నయ యూనివర్శిటీకి అతి దగ్గరలో తక్కువ రేట్లకే Open Plots ★ 90% బ్యాంక్ లోన్, 40 వేలకే అగ్రిమెంట్. ✆ 84639 95599.

JOBS

Wanted Fresh Graduates Male below 25. Fluent in English for Post of Medical Rep. Salary + Allowances 18,000/-. Venue On 2-9-17 at Hotel Vishnu Residency, Opp: Ratna palace, Main Road, Rajahmundry. ✆ 92466 71435

AADHAR Enrollment Work: Required Qualified Operators/ Supervisors in A.P & T.S ✆ 9334395471/ 9608247907. Mail: aadhaarutl@gmail.com

Wanted Personal Assistant & Attenders work at Office Kakinada. Contact Cell: 98857 76555.

జీతం: రూ.10,000/- + రూ.6,000/- (ఇన్సెంటివ్) = రూ.16,000/-. 2 వీలర్ సర్వీస్‌లో టెక్నికల్ నాలెడ్జ్ ఉన్న కస్టమర్‌కేర్ అడ్వైజర్స్ (జెంట్స్) కావలెను. ఇంటర్వ్యూ: ఉ॥ 10 నుండి 12 వరకు. Cont: ఉమామహేశ్వరరావు, శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, అపోలో హాస్పిటల్ తరువాత, మెయిన్‌రోడ్, కాకినాడ.

సరైన ఉద్యోగం కోసం సమయం & డబ్బు వృథా చేస్తూ అలసిపోయారా? కేవలం 3 నెలల్లో ప్రముఖ కంపెనీలలో ఖచ్చితంగా ఉద్యోగం పొందేందుకు Grow శిక్షణలో జాయిన్ అవ్వండి. లేదా www.grow.org.inలో మీ పేరు నమోదు చేసుకోండి. RJY-91777 54681, KKD-84999 03308.

ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు చైనీస్ మాస్టార్ & ఇండియన్ మాస్టార్, వెయిటర్స్ కావలెను. రాజమండ్రి, Cont: 82977 18999, 95025 19930.

ఉద్యోగాలు మా సంస్థలో మీ సొంత మండలాల్లో D.O ఉద్యోగాలకై 7th to డిగ్రీ స్త్రీ/పు జీతం 10000/- ఫోన్/మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. Cont:7893866238

రాజమండ్రి, కోరుకొండ, కాకినాడ, తునిలలో ప్రః కం॥లు, ATMలలో సెక్యూరిటీ గార్డ్స్, సె॥ సూపర్‌వైజర్స్ - జీ: 6500 to 9500/-, రూం+భో+వ. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, Rjy, ✆ 93922 69369.

ప॥గో॥జిల్లా పాలకొల్లులో ప్రముఖ మల్టీక్యూషన్ రెస్టారెంట్‌లో పనిచేయుటకు ఇండియన్, చైనీస్, తందూరి కుక్స్, క్లీనర్స్, వెయిటర్స్ కావలెను. ✆ 98489 84488.

హైదరాబాదులోని కళాశాలలో క్లీనింగ్ సెక్షన్‌లో పనిచేయుటకు సిబ్బంది కావలెను. మంచి వేతనము, ఉచిత వసతి & భోజనం కలదు. Ph: 9666654534

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

ప్రైవేట్ LTD కం॥లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, ఆఫీస్ బాయ్స్, ఇన్‌చార్జ్, హెల్పర్స్ అర్జెంటుగా కావలెను. జీ: 15800/- OTతో అదనం. రూం+ భోజనం ఫ్రీ. Q: 5th - డిగ్రీ. సంప్రః 8125286478, 7842422290.

మా రైసుమిల్లునందు పనిచేయుటకు A.C.లు రిపేర్ చెయ్యగల టెక్నీషియన్ కావలెను. సమీర ఆగ్రో ఇండస్ట్రీస్, రాజానగరం. సెల్: 99633 96988, 93928 11822.

మీ జిల్లాలోని మా కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥ వైజర్స్, కం॥ ఆపరేటర్స్, టీంలీడర్స్, ఇంఛార్జెస్, రిసెప్షనిస్ట్ కావలెను. జీ: 13,000 +OT రూం+మీల్స్ ఫ్రీ. ✆ 9949781897

ప్రముఖ కం॥లో సూ॥వైజర్స్, పాకర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు OT తో ఆపైన. రూం + భో ఫ్రీ. Q: 5th ఆపైన. 9014721651, 8142085478

మా సంస్థనందు 39 మంది స్త్రీ/పు లకు జాబ్స్ కలవు. Qul: 7th to డిగ్రీ, జీతం: 9,600 + 4,000 DA + ఫ్రీ రూమ్స్, 32 సం॥లోపువారు సంప్రః సింధు ప్రమోషన్స్, భవన్నారాయణ కొట్టు వీధి, జగన్నాథపురం వంతెన, కాకినాడ. ✆ 90005 58853.

మీరు ఇంటివద్దనే ఉంటూ Online Google ద్వారా Income సంపాదించుకొనే అద్భుత అవకాశం. సంప్రః MK Software Solutions, రాజమండ్రి, ✆ 96420 35888.

హెల్పర్లు మరియు వాటర్ వాష్ అభ్యర్థులు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. జీతం: రూ.9,000/-. Cont: ఉమామహేశ్వరరావు, శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, అపోలో హాస్పిటల్ తరువాత, మెయిన్‌రోడ్, కాకినాడ.

ప్రముఖ లి॥ కంపెనీలలో సూపర్‌వైజర్లు, హెల్పర్స్, ప్యాకర్స్ వెంటనే కావలెను. జీతం: 13,500/- రూం+ భోజనం ఫ్రీ, Qul: 5th to డిగ్రీ. ✆ 93921 66894, 93921 08176.

మర్చంట్ నేవీలో ఉద్యోగావకాశం. 10th పాస్ లేదా ఫెయిల్, వయస్సు: 17-29 సం॥లు మంచి జీతం, chouguleshippingservice@gmail.com 09206221409.

ఏలూరు కేంద్రంగా వెలువడుతున్న "చతుర్ముఖి" తెలుగు దిన పత్రికకు డివిజన్/నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లు కావలెను. అనుభవం, ఆసక్తి ఉన్నవారు సం॥ 94938 40489.

రాజమండ్రి కేబుల్ ఆఫీస్‌లో పనిచేయుటకు కలక్షన్ బాయ్స్, టెక్నికల్ వర్క్‌వారు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Contact Cell: 89859 00611, 93979 10688.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలో మండలాలవారీగా ఏజెంట్లు అర్జంటుగా కావలెను. జీతం 12 వేలు + ఇతర అలవెన్సులు కలవు. వైజాగ్. Ph: 7095322311.

ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు టిఫిన్ మాస్టర్లు, బిర్యాని మాస్టర్లు, నాన్‌వెజ్ మాస్టర్లు వెంటనే కావలెను. జీతం + ఉచిత వసతి కల్పించబడును. Cell: 798 166 1687.

వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశం పార్ట్/ఫుల్‌టైమ్, విద్య, అనుభవం అవసరం లేదు. వర్క్ మీ సమయానికి అనుగుణంగా ట్రైనింగ్ ఇవ్వబడును. (18+) అర్హులు, Rjy వారికి మాత్రమే. ✆ 81433 40353.

వెంటనే ఉద్యోగం. పవర్ ప్లాంట్, రెడ్డి ల్యాబ్స్, కూల్‌డ్రింక్స్, నికోమెట్, టైల్స్, టెక్స్‌టైల్స్, పేపర్‌మిల్ కం॥లో పర్మినెంట్ రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, B.Sc. కెమిస్ట్రీ, ITI, డిప్లొమా, ఆల్ ట్రేడ్స్, గార్డ్స్, సూ॥ కావలెను. జీ: 16-26 వేలు, భోజనం, రూం ఫ్రీ, చదువులేనివారికి హెల్పర్స్. సంప్రః Rjy, ✆ 79935 62898 & 96182 18582.

రాజమండ్రి ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను మరియు లాడ్జ్‌లో పనిచేయుటకు బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 85019 45555.

RJY బ్రాంచికి చదువుకున్న/ డబ్బు సంపాదించాలని, జీవితంలో స్థిరపడాలని తపన కలిగినవారు మాత్రమే సంప్రః వ: 40 సం॥ పైబడి, రిటైర్డ్, గృహిణులు, మార్కెటింగ్. ✆ 98858 95559.

RELANCE Big Bazarలోకి (సిట్టింగ్, నో టార్గెట్ జాబ్స్) రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, ఫ్లోర్ ఎగ్జిక్యూటివ్స్, సూపర్‌వైజర్స్, క్యాషియర్స్ కావలెను. M/F, Q: SSC - డిగ్రీ, వ: 19-28. ✆ 80192 34055.

FACULTY / TEACHERS

Wanted Teachers Higher Classes P.S., N.S., Primary Social, work at School. Kakinada, Cell: 98857 76555.

DRIVERS

కారు డ్రైవర్ కావలెను. రాజమండ్రి, వెంకటేశ్వరనగర్‌లో పనిచేయుటకు 45 సం॥రాలు పైబడినవారు కారు డ్రైవర్‌గా కావలెను. Contact సెల్: 98666 33999.

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు శ్రీరంగం రామేశ్వరం + 30 క్షేత్రాలు, సెప్టెంబర్ 15న AC యాత్ర, సెప్టెంబర్ 4న గోవాసిటి + కర్ణాటక శ్రీరంగపట్నం + 20 క్షే॥ AC యాత్ర. లక్ష్మీటూర్స్ ✆ 98662 46466.

జిల్లా క్రీడాకారుల ప్రతిభ



జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో స్వర్ణపతకం సాధించిన జిల్లా జట్టు

ఆలమూరు, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి విద్యార్థి ఒలింపిక్స్ పోటీలలో జిల్లాకు చెందిన కబడ్డీ, వాలీబాల్ క్రీడాకారులు నాలుగు పతకాలు సాధించి కీర్తి పతాకాన్ని ఎగురవేశారు. మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన వాలీబాల్ విభాగంలో మూడు పతకాలు, కబడ్డీ పోటీలో ఒక పతకం సాధించారు. అండర్ 28 వాలీబాల్ పోటీలలో స్వర్ణపతకం సాధించగా 22, 17 సంవత్సరాల విభాగంలో రజత పతకాలు కైవసం చేసుకున్నారు. అలాగే అండర్ 19 విభాగంలో కబడ్డీ క్రీడాకారులు స్వర్ణపతకం గెలుచుకున్నారు. రాష్ట్రంలోనే తూర్పు జిల్లాకు అధిక పతకాలు లభించాయని జిల్లా స్టూడెంట్స్ ఒలింపిక్ కమిటీ కార్యదర్శి కె.రాజశేఖర్ తెలిపారు. ఇదిలా ఉండగా స్వర్ణపతకం సాధించిన కబడీ జట్టులో ఆలమూరు మండలం మడికి విద్యార్థులు కొత్తపల్లి దుర్గారావు, ఎ.బాలమురళి, వాలీబాల్ రజత పతకం సాధించిన జట్టులో జొన్నాడకు చెందిన ఎన్.దుర్గారావు, ఎ.దుర్గామణికంఠ ప్రాతినిధ్యం వహించారు.

బొక్కు సొరను పరిరక్షిద్దాం

భానుగుడిసెంటర్: బొక్కుసొరచేప అంతరించిపోకుండా ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని రక్షించాలని జేసీ ఎ.మల్లిఖార్జున్ అన్నారు. జేఎన్టీయూకే అలూమ్ని ఆడిటోరియంలో జరిగిన ప్రపంచ బొక్కుసొర చేప దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం పెద్దపులితో సమానంగా బొక్కుసొరను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. కాకినాడ మడ అడవుల పరిసర ప్రాంతాలకు ఇది వలస వస్తుందని, సముద్రంలో తేలియాడుతూ కనిపించటంతో మత్స్యకారులు సముద్రంలోకి వదిలి వేయాలన్నారు. అనంతరం బొక్కుసొరపై విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. మత్స్యశాఖ డీడీ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ బొక్కుసొర చేప వలసవచ్చి ఇక్కడ గుడ్లు పెడుతున్నాయన్నారు. కార్యక్రమంలో వైల్డ్‌లైఫ్ డీఎఫ్‌వో ప్రభాకరరావు, రవిశంకర్, పాల్గొన్నారు.

నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవం పోటీలు

భానుగుడిసెంటర్: ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కాకినాడ ఐడియల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు గురువారం పలు అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డి.బలరామరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నన్నయ వర్సిటీ పరిధి కాకినాడ రెవెన్యూ డివిజన్ డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. పోస్టర్ పెయింటింగ్, పేపర్ ప్రజంటేషన్, టూరిజం ఫొటోగ్రఫీ, క్విజ్ అంశాలపై పోటీలు ఉంటాయని కళాశాల నుంచి 5 జట్లు పాల్గొనవచ్చన్నారు.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3-59 పై॥

★ గోదావరి జోన్
రైతు ధర రూ. 3-59 పై॥

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరిమార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	9,400
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ:	
గండేరా	11,000
గటగట	7,500
కొత్తకాయ:	
గండేరా	10,500
గటగట	7,000
నీటికాయ(వెయ్యింటికి):	
పాత(ముక్కుడు)కాయ	8000 -8,500
కొత్త(పచ్చి)కాయ	8,500-9,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలకు	2100
1 కిలోకు	160

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కింటికి

రకం	గరిష్ఠ రూ.	కనిష్ఠ రూ.
కర్పూర	400	200
చక్రకేళి (తెలుపు)	400	150
చక్రకేళి (ఎరుపు)	600	300
అమృతపాణి	400	250
భుషావళి	250	100
దేశవాళి (కూరఅరటి)	350	100

చికెన్ ధర కిలోకు రూ॥లో (వెన్‌కాబ్)

ఫారంరేటు	92-00
రిటైల్ లైవ్	107-00
డ్రెస్డ్	150-00
స్కిన్‌లెస్	177-00

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.లలో)

20 కౌంట్	620	42 కౌంట్	400	63-70 కౌంట్	320
25 కౌంట్	520	43-45 కౌంట్	390	73-80 కౌంట్	290
30 కౌంట్	450	46-47 కౌంట్	380	83-90 కౌంట్	270
32 కౌంట్	430	50 కౌంట్	370	93-100 కౌంట్	250
40 కౌంట్	420	51-60 కౌంట్	340		

ఇళ్ల నిర్మాణం వేగవంతం

కలెక్టర్ కార్తికేయ మిశ్రా



సూచనలిస్తున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో చేపట్టిన అందరికీ ఇళ్లు పథకాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం ఆయన మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు, ఏటీటెడ్కో అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఎన్టీఆర్ నగర గృహనిర్మాణ పథకంలో అందరికీ ఇళ్లు పథకాన్ని అమలు చేయనున్నారు. దీనికి సంబంధించిన లబ్ధిదారులు రిజిస్ట్రేషన్, బ్యాంకు లింకేజీ, లేఅవుట్లు, ఆకృతుల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 15 రోజుల్లో ఈ పథకానికి సంబంధించి ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అప్రోచ్‌రోడ్డుల సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి లేఅవుట్‌లు, ఆకృతులకు సంబంధించిన అనుమతులను మున్సిపల్ కమిషనర్లు, గుడా నుంచి త్వరగా పొందాలని సూచించారు. నిర్మాణ పనులు ప్రాంతాల వారీగా ఫొటోలతో నివేదిక ఎప్పటికప్పుడు సమర్పించాలని సూచించారు. సమావేశంలో ఏటీటెడ్కో ఎస్ఈ శ్రీనివాసరావు, కాకినాడ మున్సిపల్ కమిషనర్ అలీంబాషా తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై సమీక్ష

జిల్లాలో బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలను తీర్చిదిద్దడంలో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అక్టోబరు మాసాంతానికి జిల్లాను బహిరంగ మలవిసర్జన రహితంగా ప్రకటించాలని ఆదేశించారు. దీనికి సంబంధించి ఎంపిక చేసిన గ్రామాల్లో పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను ఈ క్రతువులో భాగస్వాములు చేయాలని సూచించారు. ప్రతీ గ్రామానికి ఈ ప్రక్రియ పర్యవేక్షించటానికి ఒక అధికారిని నియమించాలని ఆదేశించారు. ప్రతీ వారం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ ప్రగతిని నివేదించాలని ఆదేశించారు. సమావేశంలో జేసీ-2 రాధాకృష్ణమూర్తి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరి

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో 2,32,087 హెక్టార్లకుగాను 2,31,891 హెక్టార్లలో పంటను ఈ-క్రాప్ బుకింగ్ చేశారని, మిగతాది కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సీజన్‌లో రైతులకు పంట రుణాలు కింద రూ.4,250 కోట్లు ఇవ్వాలని సంకల్పించగా, ఇప్పటి వరకూ రూ.3,896 కోట్లు 2,89,927 మంది రైతులకు ఇచ్చినట్లు తెలిపారు. మిగతా లక్ష్యాలు కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. కౌలు రైతులకు రుణాలను త్వరగా అందించాలని సూచించారు. సమావేశంలో వ్యవసాయశాఖ జేడీ ప్రసాద్, ఏపీఎంఐపీ పీడీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు షాకిస్తున్న మీటర్లు

విద్యుత్తు వాడకపోయినా రూ.వేలల్లో బిల్లులు

దేవీచౌక్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: విద్యుత్తు వాడకాన్ని కచ్చితంగా తెలియజేసేందుకు ఏర్పాటుచేసిన ఐఆర్‌డీఏ (ఇన్‌ఫ్రారెడ్ డేటా అసోసియేషన్) మీటర్లు కొంతమంది వినియోగదారులకు శాపంగా మారాయి. సిబ్బంది నిర్లక్ష్యమో లేక మీటర్ల బిగింపునకు ముందుకు సక్రమంగా పరిశీలన చేయక పోవడం వల్లో తెలియదు గాని నెలల తరబడి తాళం వేసిన ఇళ్లకు సైతం రూ.వేలల్లో బిల్లులు రావడంతో వినియోగదారులు విద్యుత్తు పంపిణీ సంస్థ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. బిల్లు ఎక్కువగా రావడంతోపాటు కొన్ని మీటర్లు బిగించిన కొద్ది రోజులకే పనిచేయకపోవడంతో మళ్లీ కొత్త మీటరు ఏర్పాటు కోసం పనులు మానుకుని ఒకటికి రెండు సార్లు తిరగాల్సి వస్తోందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు పొదుపు చర్యల్లో భాగంగా ఏడాది క్రితం జిల్లా వ్యాప్తంగా ఐఆర్‌డీఏ మీటర్ల బిగింపు ప్రారంభించారు. వీటి ఏర్పాటు వల్ల స్కానింగ్ ద్వారా కచ్చితమైన రీడింగ్ నమోదు చేయడంతోపాటు విద్యుత్తు చౌర్యాన్ని సైతం అరికట్టేందుకు అవకాశం ఉంటుంది. జిల్లాలో 15.50 లక్షల గృహ, పారిశ్రామిక వినియోగదారులు ఉండగా ఇప్పటికే సుమారు 70 శాతం మీటర్లు అమర్చడం జరిగింది. ముందు పట్టణ, నగర ప్రాంతాలకు ప్రాధాన్యం ఇస్తూ నెలకు 50 నుంచి 60 వేల మీటర్లు బిగిస్తున్నారు.



పనిచేయకపోతే ఇబ్బందులు తప్పవు

ఐఆర్‌డీఏ మీటర్ల ఏర్పాటుకు ముందు వీటిని ల్యాబ్‌లో పరీక్షించి అప్పుడు అమరుస్తారు. వీటిని ఉచితంగా ఏర్పాటు చేస్తున్నప్పటికీ గతంలో కంటే బిల్లు ఎక్కువ రావడమో లేక పనిచేయకపోవడమో జరిగితే మాత్రం వినియోగదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ల్యాబ్‌లో పరిశీలించి మీటర్లు అమరుస్తున్నప్పటికీ కొన్ని మీటర్లు ఎందుకు విఫలమవుతున్నాయో అర్థం కావడం లేదు. మీటరు పనితీరు పరిశీలించాల్సిందిగా ఛాలెంజింగ్ ఫీజు రూ.100 చెల్లించాల్సి ఉంటుంది. అధికారులు సూచించిన రోజున వినియోగదారులు సైతం ల్యాబ్‌కు వెళ్లాల్సి ఉంటుంది. ఈ రకమైన ఫిర్యాదులు ఇటీవల కాలంలో ఎక్కువగా వస్తున్నాయి. అలాగే నెలల తరబడి తాళం వేసిన ఇళ్లకు సైతం వేల రూపాయల్లో బిల్లులు రావడం పట్ల వినియోగదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. బిల్లును సరిచేయించుకునేందుకు రోజుల తరబడి విద్యుత్తు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రాజమహేంద్రవరం ప్రకాశంనగర్‌లోని ఒక వినియోగదారుడి ఇల్లు మూడు నెలలుగా తాళం వేసి ఉన్నా రూ.2 వేలకు పైగా బిల్లు వచ్చింది. దాన్ని సరిచేయించుకోవడానికి నాలుగైదు సార్లు కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చింది. తర్వాత మీటరు పనిచేయకపోవడంతో రూ.12 వేల బిల్లు రావడంతో మీటరు మార్పునకు, బిల్లు సరిచేయించుకునేందుకు నానా అవస్థలు పడ్డాడు. అలాగే మోరంపూడి సమీపంలోని ఒక అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన మీటరు సక్రమంగా పనిచేయకపోవడంతో 15 రోజులపాటు సంబంధిత కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చింది. రీడింగ్ తప్పుగా నమోదు చేస్తే సంబంధిత సిబ్బందికి రూ.50 జరిమానా విధించే అవకాశం ఉంది. ఇటీవల కాలంలో ఈ రకమైన ఫిర్యాదులు జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు పదుల సంఖ్యలోనే వస్తున్నా అధికారులు మాత్రం తగిన కారణాలు మాత్రం కనుగొనలేకపోతున్నారు. కొత్తగా ఏర్పాటుచేసే మీటర్లకు 5 శాతం వరకు ఫిర్యాదు ఉంటాయని అధికారులు చెబుతున్నప్పటికీ 10 శాతం పైనే వస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కో సబ్‌స్టేషన్ పరిధిలో నెలకు 15 నుంచి 25 వరకు ఫిర్యాదులు వస్తున్నాయని సిబ్బంది పేర్కొంటున్నారు. ఐఆర్‌డీఏ మీటర్ల వల్ల ప్రయోజనాలు ఉన్నప్పటికీ వాటివల్ల వినియోగదారులకు వస్తున్న సమస్యలను కూడా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.



వినియోగదారుల ఇళ్లల్లో ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేసిన ఐఆర్‌డీఏ మీటర్లు

జీజీహెచ్‌లో నేటి ఓపీ సేవలు

బాలాజీ చెరువు(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ ప్రభుత్వ సామాన్యాసుపత్రి (జీజీహెచ్)లో గురువారం అందుబాటులో ఉండనున్న ఓపీ సేవల వివరాలివి.

ఓపీ విభాగం	సేవలందించే రూం.నెం	ఓపీ విభాగం	సేవలందించే రూం.నెం
నరాల వ్యాధులు	3	చర్మ, సుఖ వ్యాధులు	14
మెడికల్	4	చిన్న పిల్లలు	15
న్యూరో సర్జరీ	5	చెవి, ముక్కు, గొంతు	16
ప్లాస్టిక్ సర్జరీ	5	దంత సంబంధ సమస్యలు	17
ఛాతి, టీబీ	5ఎ	నేత్ర సంబంధ సమస్యలు	18
ఎముకలు	9	కేన్సర్	64
జనరల్ సర్జరీ	10	ఫిజియోథెరపి	65
సైకియాట్రి	10ఎ	నొప్పి నివారణ చికిత్స	66
గర్భిణులు	11ఎ	ఏఆర్‌టి ప్రసూతి	67
స్త్రీ వ్యాధులు	11బి		

రాజపూడి పోస్టుమాస్టర్‌పై సీబీఐ కేసు

జగ్గంపేట, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, పోస్టల్ నిధులు దుర్వినియోగం చేశారన్న ఆరోపణపై రాజపూడి పోస్టుమాస్టరుపై సీబీఐ కేసు నమోదు చేసింది. మండలంలో రాజపూడి పరిధిలో మన్యంవారిపాలెం, గోవిందపురం, రాజపూడి గ్రామాలకు సంబంధించి ఉపాధి నిధులు రూ.37.84 లక్షలు, పోస్టల్ నిధులు రూ.4.13 లక్షలు దుర్వినియోగం అయినట్లు గత ఏడాది అక్టోబరులో ఆరోపణలు వచ్చాయి. దీనిపై అప్పట్లో సంబంధిత అధికారులు విచారణ జరిపారు. సంబంధిత పోస్టల్ అధికారిణి సూర్యకాంతం అలియాస్ లక్ష్మీకాంతంను విధుల నుంచి తప్పించి పోస్టల్ నిర్వహణ బాధ్యతలను మరొకరికి అప్పగించారు. అప్పట్లో రూ.42 లక్షల నిధుల స్వాహాపై దుమారం రేగింది. సీబీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

శేషవాహనంపై విఘ్నాధిపతి విహారం

యానాం, న్యూస్‌టుడే: లక్ష్మీగణపతిగా, వరసిద్ధి వినాయకుడుగా, పిల్లారాయుడుగా భక్తులు ప్రీతిపాత్రంగా పిలుచుకునే విఘ్నేశ్వరుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి నగర విహారోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. యానాం గురుదత్త బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో పురవీధుల్లో ఉండ్రాళ్ల గణపతి ఊరేగారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులతో పాటు, బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



శేషవాహనంపై సర్వాలంకరణ శోభితంగా నగర విహారం చేస్తున్న బొజ్జ గణపయ్య

కాకినాడ నగరం

అతిథి దేవోభవ...

కాకినాడలో 130 వరకూ హోటళ్లు, లాడ్జీలు, సర్వీసు అపార్టుమెంట్లు ఉన్నాయి. ఇవన్నీ కూడా మొన్న ఆదివారం వరకూ కళకళలాడాయి. వీటి యాజమాన్యాలకు లాభాలతో పాటు ఇక్కడ పని చేస్తున్న కార్మికులకు ఉపాధి లభించింది. నగరంలో పలు నివాసాల్లోనూ నిన్నటి వరకు బంధువుల సందడి కనిపించింది. కొంత మంది నేతలు, ప్రజాప్రతినిధులు... బంధువుల ఇళ్లలో మకాం చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇలా నగరపాలక సంస్థ ఎన్నికల వేళ అతిథి దేవోభవ... అంటూ నగరం వీరందర్నీ ఆదరించింది.

– న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్‌

కాకినాడ నగరంలో సుమారు 20 రోజుల పాటు పెద్ద పెద్ద కార్లు రివ్వున దూసుకుపోయాయి. ఏ ప్రాంతంలో చూసినా వాహనాల తాకిడే. నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన పార్టీలకు చెందిన నేతలు ఇక్కడ మకాం వేశారు. తమ పార్టీల అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. అధికార తెదేపా నుంచి నేతలు, ప్రజాప్రతినిధులు కాకినాడలోనే ఉంటూ ప్రచారం చేశారు. ప్రతిపక్ష వైకాపాకు చెందిన ప్రజాప్రతినిధులు, నేతలు కూడా తమ అభ్యర్థుల తరపున ప్రచారం ముమ్మరంగా చేశారు. భాజపా, కాంగ్రెస్‌ పార్టీకి చెందిన ఇతర ప్రాంతాల నేతలు కూడా కాకినాడలో మకాం వేసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా ప్రైవేటు అతిథి గృహాలు, హోటళ్లు, లాడ్జిలో బస చేస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి నేపథ్యంలో ప్రభుత్వ అతిథి గృహాలను ఎవరికీ కేటాయించ లేదు. దీంతో కాకినాడ నగరంతో పాటు చుట్టుపక్కల ఉన్న అతిథి గృహాలు, సర్వీసు అపార్టుమెంట్లులో వీరంతా మకాం వేశారు. ఎన్నికల ప్రచారానికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నేతల వాహనాలతో రద్దీ మరింత పెరిగింది. ఈ హడావుడి కొంత ఇబ్బందే అయినా.. హోటళ్లు, లాడ్జీలు, సర్వీసు అపార్టుమెంట్లు వంటి వాటిలో పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి లభించింది.

ఎన్నికల ఉపాధి

కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలు ఇక్కడ వివిధ వర్గాలకు ఉపాధిని పెంచాయి. పార్టీల జెండాలకు కర్రలు కట్టే కార్మికులను నుంచి ప్రచారం కోసం రూపొందించిన సీడీల వ్యాపారం పెరిగింది. యాంకర్లకు గిరాకీ పెరిగింది. రీరికార్డింగ్‌ సెంటర్లలో పనిచేసే వారికి ఉపాధి లభించింది. ఆటో, రిక్షా కార్మికులకు ఎన్నికల ప్రచారం కొన్నాళ్లు ఉపాధినిచ్చింది. ఎన్నికల్లో 241 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ప్రధాన పార్టీలకు జెండాలు, బ్యానర్లు ఆయా పార్టీలు సరఫరా చేశాయి. అయినప్పటికీ అవి సరిపోక మరిన్ని ముద్రించారు. ఎన్నికల్లో ప్రచారానికి కరపత్రాలు కూడా పంపిణీ చేశారు. వీటిని తయారు చేసే ప్రింటింగ్‌ ప్రెస్‌లు కళకళలాడాయి. స్వతంత్ర అభ్యర్థులు 121 మంది వరకూ ఎన్నికల బరిలో నిలిచారు. వీరు మాత్రం వారికి కేటాయించిన గుర్తులతో జెండాలు, కరపత్రాలు తయారు చేయించారు. థర్మాకోల్‌ వ్యాపారం కూడా లాభసాటిగా మారింది. స్వతంత్ర అభ్యర్థులు వివిధ గుర్తులను వీటితో తయారు చేసి ప్రచారం చేశారు. విద్యుత్తు పనులు చేసే కార్మికులకు ఉపాధి లభించింది. ఆయా పార్టీల గుర్తులను విద్యుత్తు దీపాలతో పార్టీల శిబిరాల వద్ద అలంకరించారు.

భోజన హోటళ్లకు గిరాకీ

కాకినాడ నగరంలో భోజన హోటళ్లకు గిరాకీ పెరిగింది. కాకినాడ, పరిసర ప్రాంతాల్లో 340 వరకూ భోజన హోటళ్లు ఉన్నాయి. ఇక్కడకు ప్రతీ రోజూ మధ్యాహ్నం, రాత్రి తాకిడి పెరిగింది. తెదేపా, వైకాపాలు తమ కార్యాలయాల్లో రెండు పూటలా భోజన ఏర్పాట్లు చేశాయి. ఇవి సరిపోక హోటళ్లకు తరలి వెళ్లారు. శీతల పానీయాలకు గిరాకీ పెరిగింది. ఫ్రూట్‌ జ్యూస్‌ దుకాణాలు కళకళలాడాయి. ఇలా అతిథుల రాకతో రూ. లక్షల్లో వ్యాపారం జరిగినట్లు అంచనా. ఎన్నికల వేళ ఇళ్లకు వచ్చిన బంధువులు, మిత్రులను ఆదరిస్తూ నగరవాసులూ చక్కటి ఆతిథ్యాన్ని అందించారు.

ఓట్ల గల్లంతుతో నిరాశ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే



పోలింగ్‌ కేంద్రాల వద్ద శిబిరాల్లో వెదుక్కుంటున్న ఓటర్లు (దాచిన చిత్రం)

ఓటు హక్కును వినియోగించుకుందామని వచ్చిన పలువురు ఓటర్లకు మంగళవారం నిరాశ ఎదురైంది. ఓటర్ల జాబితాలో ఓటు కనిపించకపోవటంతో పోలింగ్‌ కేంద్రం నుంచి వెనుదిరగక తప్పలేదు. ఇటువంటి పరిస్థితి నగరంలో పలు డివిజన్ల కనిపించినప్పటికీ.. 14వ డివిజన్‌ పరిధిలో ఏటిమొగలో దాదాపు 200 మంది వరకూ తమ ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు. మంగళవారం పోలింగు సందర్భంగా పలువురు మహిళలు తమ ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్‌తో ఓటు వేసేందుకు వచ్చారు. అక్కడి సిబ్బందికి గుర్తింపు కార్డులు చూపగా జాబితాలో ఓట్లు కనిపించలేదు. కార్డులో ఉన్న డోరు నంబరుకు, జాబితాలో ఉన్న నంబర్లకు సరిపోలకపోవటంతో వారికి ఓటు హక్కు దక్కలేదు. వార్డుల పునర్విభజనలో కొన్ని పేర్లు గల్లంతయ్యాయి. మరికొందరి పేర్లు వేరే వార్డులకు మారిపోయాయి. ఈ విషయం వారికి తెలియకపోవటంతో ఓటు కోసం పోలింగ్‌ కేంద్రాలకు వచ్చారు. ఓటు హక్కు వినియోగించుకోకుండానే ఇంటిముఖం పట్టారు.

ఒకే ఇంట్లో అయిదు ఓట్లు లేవు



ఒకటా, రెండా మా ఇంట్లో ఏకంగా అయిదు ఓట్లు లేవు. మా అందరికీ ఓటరు గుర్తింపు కార్డులున్నాయి. కొడుకు, కోడలు, మనుమలకు సంబంధించిన ఓట్లు లేవు. గతంలో అందరం ఓటు హక్కును వినియోగించుకున్నాం. ఇప్పుడు ఎలా గల్లంతయ్యాయో తెలియటం లేదు. విషయం చివర క్షణంలో తెలియటంతో ఓటును వినియోగించుకోలేకపోయాం.

- అరదాడి లక్ష్మి, ఏటిమొగ

ఆశతో వెళ్లాను..



ఓటు హక్కును వినియోగించుకుందామని ఎంతో ఆశతో వెళ్లాను. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఓటు హక్కును వినియోగించుకున్నాను. తీరా ఇప్పుడు జాబితాలో పేరు లేదన్నారు. గత ఇరవై ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం. ఓటుఎందుకు గల్లంతయ్యిందో తెలియటం లేదు. ఓటు హక్కును వినియోగించుకోకపోవడం బాధగా ఉంది.

- కర్రి లక్ష్మి, ఏటిమొగ

ఇష్టారాజ్యంగా మార్పులు చేశారు..



డివిజన్ల పునర్విభజన పేరుతో ఓట్లను తారుమారు చేశారు. ఎవరి ఓటు ఎక్కడ ఉందో తెలియకుండా చేశారు. అధికారుల ఇష్టారాజ్య చర్యల వల్లే ఓటు దక్కలేదు. ఇటువంటి చర్యలు మంచిది కాదు. ఓటు ఉందని ధీమాగా వెళ్లాం. వేరే డివిజన్‌లో ఉంటుందని చెబుతూ ఓటు ఇవ్వకుండా తిరస్కరించారు. ఏ డివిజన్‌లో ఓటు ఉందో ఎలా తెలుసుకోగలం.

- పంతాడి బేబి, ఏటిమొగ

చలో గన్నవరం గోడపత్రిక ఆవిష్కరణ

గాంధీనగర్‌, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ ఒకే దఫా చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అన్నారు. కాకినాడ పార్టీ కార్యాలయంలో చలో గన్నవరం గోడ పత్రికను ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు వ్యవసాయ రుణాల మొత్తం రూ. 84 వేల కోట్లు రద్దుచేస్తామని, రుణ బకాయిలు చెల్లించవద్దని చంద్రబాబు పిలుపు ఇచ్చారన్నారు. ఎన్నికల అనంతరం లక్ష్యాన్ని కుదించారన్నారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఒకేదఫా రుణమాఫీ చేయాలని డిమాండ్‌ చేశారు. రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా తీవ్ర కరవు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నాగార్జునసాగర్‌ నీటి కొరతతో లక్షలాది ఎకరాల్లో రైతులు పంటలు వేయలేకపోతున్నారన్నారు. రైతు సమస్యలపై సెప్టెంబర్‌ 7న చలో గన్నవరం నిర్వహించి రైతు సాధికార సంస్థ వద్ద పెద్దఎత్తున రైతులు ధర్నా నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్‌ కార్యదర్శి ప్రసాద్‌, కుమార్‌, నారాయణ, వై. బాబి, శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్‌ ఆధారిత దహన వాటిక ప్రారంభం

గాంధీనగర్‌, న్యూస్‌టుడే: నగరంలో ఆర్టీసీ బస్టాండ్‌ సమీపంలో ఉన్న బుచ్చపురెడ్డి పురపాలక హిందూ శ్మశాన వాటికలో రోటరీ బరియల్‌ గ్రౌండ్‌ ట్రస్టు ఆధ్వర్యంలో రూ. 50 లక్షలతో నూతనంగా ఏర్పాటుచేసిన గ్యాస్‌ ఆధారిత దహనవాటికను రోటరీ అంతర్జాతీయ ట్రైనర్‌ వడ్లమాని రవి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. కంట్రోల్‌ పాయింట్‌ను పీడీజీ ఎల్‌. టిక్కు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్‌ ఆధారిత దహనవాటిక వద్ద పర్యావరణ పరిరక్షణతోపాటు, వాతావరణ కాలుష్యంకూడా నిలుపుదల చేయడానికి వీలుంటుందన్నారు. పీడీజీ డాక్టర్‌ ఎస్‌వీఎస్‌ రావు మాట్లాడుతూ నూతన విధానం వల్ల కలప వినియోగం తగ్గడం వల్ల చెట్లను నరికే సమస్య తగ్గుతుందన్నారు. పరోక్షంగా చెట్లను పరిరక్షించినట్లవుతుందన్నారు. రోటరీ బరియల్‌ గ్రౌండ్‌ ట్రస్టు ఛైర్మన్‌ టిక్కు మాట్లాడుతూ గతంలో శ్మశానవాటికను సుమారు రూ. 2.5 కోట్లతో కాకినాడలో ఉన్న రోటరీ, రోటరీ సెంట్రల్‌, రోటరీ గోల్డెన్‌జూబ్లీక్లబ్‌ సంయుక్త ఆధ్వర్యంలో ఆధునీకరించబడిందన్నారు. పోలీస్‌, ప్రభుత్వాసుపత్రి, రైల్వేస్టేషన్‌ నుంచి ఏటా 400కు పైగా అనాథ మృతదేహాలు వస్తున్నాయని వీటికి సేవాభావంతో అంత్యక్రియలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బాదం మాధవ రావు రూ. లక్ష అనాథ ప్రేత సంస్కారానికి విరాళం అందజేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్‌ కాకినాడ అధ్యక్షుడు చోడవరపు మూర్తి, కార్యదర్శి నామన రమేష్‌, బాదం మాధవ రావు, వెంకటేష్‌ తదితరులు పాల్గొన్నారు.



దహన వాటికను ప్రారంభిస్తున్న వడ్లమాని రవి తదితరులు

క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపిక



క్రీడాకారుల నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న శాప్‌ ఏడీ రమణ

భానుగుడిసెంటర్‌, న్యూస్‌టుడే: అకాడమీలో ప్రవేశాలకు కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో పలు క్రీడాంశాల్లో బుధవారం ఎంపికలు జరిగాయి. కృష్ణాజిల్లా ఎన్‌టీఆర్‌ స్టేడియంలో ఫెన్సింగ్‌ బాలికలు, తైక్వాండో బాలికలు, గుంటూరు జిల్లా క్రీడా మైదానంలో బాలురు వెయిట్‌లిఫ్టింగ్‌, తైక్వాండో క్రీడలకు అకాడమీలో ప్రవేశాలకు నిర్వహించిన ఎంపికలకు పలు జిల్లాల నుంచి 76 మంది క్రీడాకారులు హాజరయ్యారు. రెండురోజులపాటు జరిగే ఈ ఎంపికలను పరిశీలించేందుకు శాప్‌ అసిస్టెంట్‌ డైరక్టర్‌ ఎస్‌వీ రమణ వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిభ గల క్రీడాకారులకు చక్కటి భోజన వసతి సౌకర్యాలతో కూడిన ఏర్పాట్లను ప్రభుత్వం కల్పిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డీఓ సయ్యద్‌సాహెబ్‌, డీఎస్‌ఏ కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలతో పేదలకు చేయూత

యండమూరు(కరప): గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్వహిస్తున్న వైద్య శిబిరాలు పేదలకు చేయూతగా నిలుస్తున్నాయని, కాకినాడ గ్రామీణ సీఐ వల్లభనేని పవన్‌కిషోర్‌ సూచించారు. కరప మండలం యండమూరు గ్రామంలో స్థానిక ఎస్సీపేటలోని అంబేద్కర్‌ సామాజిక వికాస భవనంలో కాకినాడ హోప్‌ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సీఐ పవన్‌కిషోర్‌ చేతులు మీదుగా ప్రారంభించారు.

కాకినాడ నగరం

బ్రాహ్మణులకు కోఆప్షన్ పదవి ఇవ్వాలి

కరప: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించిన బ్రాహ్మణులకు కో ఆప్షన్ పదవి ఇచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలని జిల్లా బ్రాహ్మణ సమాఖ్య సంఘం అధ్యక్షుడు వై.వి.జగన్నాథరావు కోరారు. మండల కేంద్రం కరపలో బుధవారం ఆయన బ్రాహ్మణ సంఘం జిల్లా కార్యదర్శి డీహెచ్‌వీ సాంబశివరావు నివాసంలో బ్రాహ్మణ సంఘాల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్న పథకాలకు మక్కువ ఏర్పరచుకుని తెదేపాకు పూర్తి మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. తమ సామాజికివర్గానికి చెందిన సాంబశివరావుకు ఒక కోఆప్షన్ మెంబరు పదవికి అవకాశం ఇవ్వాలని వారు కోరారు. అనంతరం వారు పలువురు బ్రాహ్మణ సంఘాల నాయకులతో కలిసి ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తిలను కలుసుకుని వినతిపత్రం అందజేశారు.

పెద్దల మాట... చద్దన్నం మూట

గాంధీనగర్, న్యూస్‌టుడే: చిన్ననాటి స్మృతులను గుర్తుకు చేసుకుంటూ పెద్దలు చెప్పిన కబుర్లు.... మనవళ్లకంటే తాతయ్య, బామ్మల ఆటపాటలతో నగరంలోని అశోక్‌నగర్ రవీంద్రభారతి పాఠశాలలో బుధవారం తాతయ్య, బామ్మల పెద్దల దినోత్సవ(గ్రాండ్‌పేరెంట్స్‌డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్యలు పాల్గొని వారి అనుభూతులను పిల్లలతో పంచుకున్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల్లో పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు పెద్దల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి ఎ.శ్రీనివాసు, డీన్ ఊర్వశిలు పాల్గొని పెద్దల మాట చద్దన్నం మూటని, బంగారు బాటని, విద్యార్థులకు అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్యల గొప్పతనాన్ని వివరించారు.

జగన్నాథపురం: విద్యార్థులపై చిన్ననాటి నుంచే తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అప్పుడే చెడు అలవాట్లకు పిల్లలు లోను కాకుండా ఉంటారని వెంకట్‌నగర్ రవీంద్రభారతీ స్కూల్ డీన్ ఊర్వశి అన్నారు. పాఠశాలలో బుధవారం పెరెంట్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు వేషధారణలో అలంకరించి ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



పెద్దల వేషధారణలో చిన్నారులు

విద్యార్థులకు అభినందన

వేళంగి(కరప): గ్రామీణ ప్రాంతాలలో నుంచే మెరికల్లాంటి క్రీడాకారులు తయారవుతారని, చదువుతో పాటు క్రీడలలో రాణిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మెర్ల వీరయ్యచౌదరి అన్నారు. కరప మండలం వేళంగి గ్రామంలో బుధవారం స్థానిక మెర్లా జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పి.సత్యసాయికృష్ణ, ఎంవీఎస్ఎన్ గంగాధర్‌లు రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికవడం పట్ల ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటశివప్రసాద్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం శివప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ ఎంఎస్ఎన్ చార్టీస్ క్రీడా మైదానంలో జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో తమ విద్యార్థులు ఎంపికవడం సంతోషంగా ఉందన్నారు.

ఆకట్టుకున్న గాత్ర సంగీత కచేరీ

గాంధీనగర్, న్యూస్‌టుడే: గాత్ర సంగీతంలోని మాధుర్యం... వాగ్గేయకారుల కీర్తనల్లోని కమ్మదనం కలిసి కాకినాడ సంగీత ప్రియులను సమ్మోహితులను చేశాయి. నగరంలో ప్రసిద్ధి చెందిన సంగీత సంస్థ శ్రీరామ సమాజం ఆధ్వర్యంలో 123వ గణపతి నవరాత్రి మహోత్సవాలను సూర్యకళామందిరం ప్రాంగణంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆరో రోజు బుధవారం సాయంత్రం 5.30 గంటలకు హైదరాబాద్‌కు చెందిన వైజర్స్ ప్రణతిచే జరిగిన గాత్ర సంగీత కచేరి ఎంతగానో అలరింపజేసింది. ఈమె గాత్రానికి వయోలిన్‌పై పి.నాగేశ్వరరావు, మృదంగంపై ఇ.పినాకపాణిలు చక్కని సంగీత సహకారం అందజేశారు. పలువురు వాగ్గేయకారుల కీర్తనలు ఆమె చక్కగా ఆలపించారు. రాత్రి 7.30 గంటలకు మల్లాది యమునారామన్‌చే జరిగిన గాత్ర సంగీత కచేరి ఆకట్టుకుంది. ఈయన గాత్రానికి పి.నాగేశ్వరరావు వయోలిన్‌పై, పినాకపాణి మృదంగంపై సంగీత సహకారం అందజేశారు. కైలాసనాథ-కాంబోజిరాగం, కంబదళాయతాక్షి, కమలామనోహరి వంటి అంశాల్లో ఆలపించిన కీర్తనలు ఆకట్టుకున్నాయి. రెండు గాత్ర కచేరీల సంగీతం ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో శేషుకుమారి, ఆకొండి శ్రీనివాస రాజారావు, వ్యవస్థాపక కార్యదర్శి మునుగంటి వెంకట్రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.



గాత్ర సంగీత కచేరి నిర్వహిస్తున్న వైజర్స్ ప్రణతి

నేటి కార్యక్రమాలు

గురువారం సాయంత్రం 5.30 గంటలకు హైదరాబాద్‌కు చెందిన కౌశిక్ కల్యాణ్‌చే గాత్ర కచేరి జరుగుతుంది. అనంతరం రాత్రి 7.30 గంటలకు ఆదిభట్ల నారాయణ దాసు జయంతిని పురస్కరించుకుని బుర్రా పద్మనాభశర్మ భాగవతార్‌చే హరికథాగానం జరుగుతుంది.

3న సామూహిక గణేశ నిమజ్జనోత్సవం

గాంధీనగర్: కాకినాడ నగరం, గ్రామీణ ప్రాంతాల్లో సెప్టెంబర్ 3వ తేదీ ఆదివారం గణేశ నిమజ్జనోత్సవం జరుగుతుందని నగర గణేశ ఉత్సవ సమితి గౌరవాధ్యక్షుడు దూసర్లపూడి రమణరాజు తెలిపారు. జగన్నాథపురం వంతెన వద్ద, వాకలపూడి సముద్ర తీరం వద్ద సామూహిక గణపతి ఉత్సవ విగ్రహాల నిమజ్జనోత్సవం జరుగుతుందన్నారు. బుధవారం సూర్యారావుపేటలోని దూసర్లపూడివారి వీధిలో భోగిగణపతి పీఠంలో జరిగిన సమితి సమావేశంలో సమితి అధ్యక్షుడు దువ్వూరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బారికేడ్లు, భారీక్రేన్లు, గజఈతగాళ్లు, భారీఫ్లడ్‌లైట్లు, ట్రాఫిక్ వెసులుబాటు, శాంతిభద్రతల నిర్వహణ ఏర్పాట్లలో జిల్లా కలెక్టర్, ఎస్పీల పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతాయన్నారు. ట్రాఫిక్ డీఎస్పీ, మున్సిపల్ కార్పొరేషన్, పోర్టు, ఆర్అండ్‌బి, మత్స్యశాఖ, అగ్నిమాపకశాఖ తదితర ప్రభుత్వ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది తోడ్పాటుతో గణేశ నిమజ్జనోత్సవాలు వేడుకగా జరుగుతాయన్నారు. విగ్రహాలను తీసుకువచ్చే ఉత్సవ నిర్వాహకులకు వేదికల వద్ద అభినందన పత్రాలు ఇచ్చి సత్కరిస్తామని సమతి పధాధికారి నేతి గోపాలకృష్ణ తెలిపారు. పోలీసు సూచనలు, నిబంధనలు పాటించాలని సూచించారు.

జిల్లాలో 3,166 మంది క్షయవ్యాధి బాధితులు

బిక్కవోలు, న్యూస్‌టుడే: జిల్లాలో ఆగస్టు నెలాఖరు నాటికి 3,166 మందికి క్షయ వ్యాధి సోకినట్లు నిర్ధారణ అయ్యిందని జిల్లా క్షయవ్యాధి నివారణాధికారి డాక్టర్ వెంకటరావు తెలిపారు. బుధవారం బిక్కవోలు మండలం కొంకుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఛైర్మన్ సత్తి నాగిరెడ్డి, గౌరవాధ్యక్షుడు కె.వేణుగోపాల్‌రెడ్డి ఆరోగ్య కేంద్రం సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా విలేకరులతో వెంకటరావు మాట్లాడారు. ఈ వ్యాధి ఒకటో కేటగిరిలో 2,863 మంది, రెండో కేటగిరిలో 2,098 మంది, ఎండీఆర్ చికిత్స పొందుతున్న వారు 72 మంది ఉన్నారన్నారు. జిల్లాలోని 23 నియంత్రణ కేంద్రాల ద్వారా అందరికీ ఉచితంగా చికిత్స అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

శిక్షణ లేని ఉపాధ్యాయులకు శుభవార్త

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తూ శిక్షణ పొందని ఉపాధ్యాయులు 2019 నాటికి డీఎల్ఈడీ కోర్సును జాతీయ సార్వత్రిక విద్యా పీఠం ద్వారా సార్వత్రిక దూరవిద్య కోర్సు చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు జి.వి.రావు తెలిపారు. బుధవారం కళాశాలలో విలేకరులతో ఆయన మాట్లాడారు. శిక్షణ లేని ఉపాధ్యాయులు 2019 నాటికి ఈ కోర్సు పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొందన్నారు. ఒకవేళ కోర్సు పూర్తి చేయకపోతే ప్రైవేటు విద్యా సంస్థల్లోనూ ఉపాధ్యాయులుగా చేసే అర్హత కోల్పోతారని అన్నారు. వెంటనే శిక్షణ పొందని ఉపాధ్యాయుల వివరాలతో సంబంధిత ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు ఆ వివరాలను వెంటనే పంపాలన్నారు. ప్రతి రోజు సాయంత్రం రెండు గంటల పాటు ఆన్‌లైన్ ద్వారా చదువుకొని పరీక్షలు రాయవచ్చని ఆయన పేర్కొన్నారు.

గంజాయి తరలిస్తున్న నలుగురు మహిళల అరెస్టు

కృష్ణదేవిపేట: గొలుగొండ మండలం కృష్ణదేవిపేట సమీపంలో బుధవారం ఏజెన్సీ నుంచి ఆటోలో దిగుమతి అవుతున్న 60కిలోల గంజాయి పోలీసులు పట్టుకున్నట్లు మంప ఎస్.ఐ. డి.శ్రీనివాసరావు తెలిపారు. వాహనాల తనిఖీల్లో ఆటోలో తరలిస్తున్న గంజాయిని గుర్తించామని, ఈ రవాణాకు పాల్పడిన జీకేవీధి మండలం ఆర్వీనగర్‌కు చెందిన కురజ మరియమ్మ, మటం ప్రమీల, పాంగి ధనలక్ష్మి, అరుణ్ పాండేన్‌లను అరెస్టు చేశామన్నారు. వీరిని ప్రోత్సహించిన తునికి చెందిన రమణ అనేవ్యక్తి పరారీలో ఉన్నట్లు చెప్పారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా:** **పాడుతా తీయగా...** (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు **'వంకాయ బజ్జీ కూర',** మీచేతి వంట **'పెసల పులావ్',** **'మేథీ క్యారెట్ ఫ్రై',** జస్ట్ ఎ మినిట్ **'బేసిన్ బర్ఫీ'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్–2** (రిపీట్), 05-30: **ఆడాళ్లా మజాకా:** రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మిస్ 420 (అశ్వని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: మార్నింగ్ షో: రాధా కల్యాణం (రాధిక, చంద్రమోహన్), మధ్యాహ్నం: 1-00: మాటీనీ: పోకిరి రాజా (వెంకటేశ్, రోజా), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఖబడ్దార్ (సాయికుమార్, భావన), రాత్రి: 7-00: ఫస్ట్ షో: బుద్ధిమంతుడు (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, **ఉ.8.00, రా.9:00:** బ్రేక్ ఫాస్ట్ షో – ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, **ఉ.10.00:** పిండివంటలు, ప్రసాదాలు – చిట్టి చెగోడీలు & పులిహోర, **ఉ.11.00, రా.10.45:** గోరు ముద్దలు – స్వీట్ పన్నీర్ బుర్జీ, **ఉ.11.15, రా.8:30:** డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – డైజెస్టివ్ డ్రింక్, **ఉ.11.30, రా.8:00:** గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - గన్ పౌడర్ & ఇడ్లీ, **మ.12.00:** టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, **మ.12.15, రా.10:15:** మమ్మీస్ కిచెన్ – రామ్ లడ్డూ, **మ.12.30, రా.8.45:** "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, **మ.12.45:** సూప్స్ & స్టార్టర్స్ - ప్రాన్స్ అండ్ బేబికార్న్ కట్‌లెట్, **మ.1.00, రా.7.00:** వావ్ ఏమి రుచి (మిక్స్డ్ క్యూసైన్) – లాంబ్ స్కివర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, **మ.1.30, రా.10.00:** చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - చికెన్ మిర్చి బజ్జీ, **మ.1.45, రా.7.30:** ట్రెండీ ట్రీట్స్ – పెరటి రుచులు, **మ.2.15, రా.10.30:** డిజైనర్ డిష్ – కోల్హాపూరి పన్నీర్, **మ.2.30:** చోటా షెఫ్ – చికెన్ చీజ్, **మ.5.15:** స్నాక్స్ - పన్నీర్ చీజ్ తవ రోటి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీటాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీటాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీటాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

SVBC (TTD)

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాధం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

భక్తి TV

ఉదయం: 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా:, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: పంచాక్షరి.

మా

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: **రాజా రాణి,** **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: **అందరివాడు,** **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ **గోదావరి మొగుడు,** **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: **వీడే,** **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: **జేమ్స్‌బాండ్.**

కంది సాగులో మెలకువలు

కందిని రబీలో కూడా సాగు చేయవచ్చని అనంతపురం జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సంపత్‌కుమార్ తెలిపారు. పత్తి, మిరప, పొగాకుతో పాటు ప్రత్యామ్నాయ పంటలైన పెసర, మినుము, సోయాచిక్కుడు, వేరుసెనగ వంటి పంటల్లో మిశ్రమ పంటగా సాగు చేయవచ్చు. రబీలో సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో ఏక పంటగా లేదా సహ పంటగా విత్తుకోవచ్చు. రబీలో చీడపీడల బెడద తక్కువ. 5-6 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. చౌడునేలలు, నీటి ముంపునకు గురయ్యే నేలలు పనికిరావు.

ఎరువులు: చివరి దుక్కిలో ఎకరాకు 2 టన్నుల పశువుల ఎరువు వేయాలి. ఖరీఫ్‌లో 8 కిలోలు, రబీలో 16 కిలోల చొప్పున నత్రజనిని అందించాలి. ఈ రెండు కాలాల్లోను 20 కిలోల చొప్పున భాస్వరం వేసుకోవాలి. అంతరపంటగా విత్తినప్పుడు, ఆయా పైరును బట్టి వేసే ఎరువు మోతాదు మారుతుంది. ప్రధాన పైరుకు అంతర పంటకు వేరువేరుగా ఎరువులు వేయాలి.

నీటి యాజమాన్యం: ఈశాన్య రుతుపవనాల ప్రభావం లేని ప్రాంతాల్లో రబీ కందికి 2 తేలికపాటి తడులు ఇవ్వాలి. ఈ తడులు మొగ్గ రాబోయే ముందు ఒకసారి, కాయదశలో మరోసారి ఇవ్వాలి.

కలుపు నివారణ: పెండిమిథాలిన్(30 శాతం) ఎకరాకు 1.0-1.5 లీటర్లు లేక అలాక్లోర్(50 శాతం) ఎకరాకు లీటరు చొప్పున విత్తిన వెంటనే గాని మరుసటి రోజు కాని పిచికారి చేయాలి. విత్తిన 30, 60 రోజులప్పుడు గుంటకతో గాని, గొర్రుతో కాని అంతరకృషి చేయాలి.



ఆకుచుట్టు పురుగు ఆశించిన మొక్క

సస్యరక్షణ: కంది పెరిగే దశలో ఆకుచుట్టు పురుగు ఆశిస్తుంది. ఆకులను, పూతను చుట్టగా చుట్టుకుని లోపల ఉండి గీరి తింటాయి. దీని ఉధృతి ఎక్కువగా ఉంటే, 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్‌ఫాస్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

కాయతొలుచు పురుగు: ఈ పురుగు పూత, పిందె దశల్లో కాయలకు రంధ్రాలు చేసి గింజలను తింటూ ఒక కాయ నుంచి మరో కాయను ఆశిస్తుంది. దీని నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు తప్పక పాటించాలి.

మరుకా మచ్చల పురుగు: దీని నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి మందులను మార్చుతూ వారానికొకసారి పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన మొక్కలు పూర్తిగా కాని మొక్కలో కొంతభాగం గాని ఎండిపోతాయి. ఎండిన మొక్కలను పీకి కాండం మొదలు భాగం చీల్చి పరిశీలిస్తే గోధుమ వర్ణపు చారలు కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు ఎలాంటి మందులు లేనందున, పొగాకు లేదా జొన్నతో పంట మార్పిడి చేసుకోవాలి.

వెర్రితెగులు: ఈ తెగులు నల్లి ద్వారా వ్యాపిస్తుంది. నల్లి నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు నీటిలో కరిగే గంధకపు పొడి కలిపి వారినికొకసారి చొప్పున రెండు దఫాలుగా పిచికారి చేయాలి.

మాక్రోఫోమినా తెగులు: ఈ తెగులు సోకిన మొక్కలు ఎండిపోతాయి. ఈ పంటను ఎక్కువ కాలం ఒకే పొలంలో వేయకుండా పంటమార్పిడి చేయాలి.

– న్యూస్‌టుడే, అనంతపురం (వ్యవసాయం)

వరిలో జింకు లోపం

వివిధ ప్రాంతాల్లో సాగుచేస్తున్న పైర్లలో ప్రస్తుతం జింకు ధాతు లోపం కనపడుతోంది. రాష్ట్రంలో దాదాపు 65-70 శాతం నేలల్లో జింకులోపం ఉన్నట్లు మచిలీపట్నం వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు తెలిపారు. నల్లరేగడి నేలలు, క్షారభూములు, సున్నం అధికంగా ఉన్ననేలలు, మురుగునీరు నిల్వఉండే భూములు, వరుసగా వరిపంట సాగుచేసే నేలల్లో జింకు లోపాలు ఉంటాయన్నారు. ఈ లోపాన్ని సకాలంలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

లక్షణాలు: జింకులోపం ఉన్న వరిలో పైనుంచి 3 లేదా 4 ఆకులో స్పష్టంగా కనిపిస్తుంది. మధ్యఈనె ఆకుపచ్చ రంగును కోల్పోయి పసుపు వర్ణంగా మారి ఆకు చివర్లు మామూలు ఆకుపచ్చ రంగులోనే ఉంటాయి. ఒకోసారి ఈ లక్షణాలు నాటిన 2-4 వారాల మధ్య కనిపిస్తాయి. ఆకు చివర్లలో మధ్య ఈనెకు ఇరుపక్కల తుప్పు లేక ముదురు ఇటుక రంగులాంటి చిన్న మచ్చలు కనిపించవచ్చు. ఈ మచ్చలన్నీ కలిసిపోయి ఆకంతా వ్యాపించవచ్చు. ఈ లక్షణం దుబ్బుల మొదళ్లలోని ముదురు ఆకులమీద సాధారణంగా కనిపిస్తుంది. మురుగునీరు పారుదల లేని భూముల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. జింకులోపం ఉన్న ఆకులు చిన్నవిగా, నూలు కండెల ఆకారం కలిగి పెళుసుగా ఉండి, వంచగానే శబ్దంచేస్తూ విరిగిపోతాయి.

నివారణ: ప్రతి మూడు పైర్లకు ఎకరానికి 20 కిలోల జింకు సల్ఫేటును నాటేముందు వేసి జింకులోపాన్ని నివారించవచ్చు. చవుడు భూముల్లో ఎకరానికి 40 కిలోల జింకు సల్ఫేటు వేయాలి. జింకు లోపం పైరుమీద గమనించగానే 2 గ్రా. జింకు సల్ఫేట్‌ను లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు, మూడుసార్లు పిచికారీ చేయాలి.

– న్యూస్‌టుడే, గొడుగుపేట

పెరుగుతున్న నీటిమట్టాలు

మోతుగూడెం, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాల్లో గత అయిదు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు సీలేరు కాంప్లెక్స్‌లోని అయిదు జలాశయాల్లో నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరుతోంది. ఇందులో డొంకరాయి జలాశయం నీటిమట్టం గరిష్ఠ స్థాయికి అర అడుగు దూరంలో ఉంది. జోలాపుట్, బలిమెలా, గుంటవాడ, డొంకరాయి, ఏవీపీ డ్యాం, పోర్‌బే జలాశయాల్లో నీరు చేరడంతో విద్యుత్తు ఉత్పత్తికి డోకా ఉండదని సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీరు ఎల్.మోహన్‌రావు తెలిపారు. బుధవారం నాటికి ఈ జలాశయాల్లో నిల్వ సామర్థ్యానికి దగ్గరగా నీరు చేరింది. జోలాపుట్ సామర్థ్యం 2,750 అడుగులు కాగా 2,735 అడుగులకు వచ్చింది. ఈ నీటి ద్వారానే మాచ్‌ఖండ్ జల విద్యుత్కేంద్రంలో విద్యుత్తు ఉత్పత్తి చేస్తారు. బలిమెలా జలాశయం సామర్థ్యం 1,516 అడుగులు కాగా 1479.80, డొంకరాయి నిల్వ సామర్థ్యం 1,037 అడుగులుండగా 1036.40 అడుగులకు నీరు చేరింది. ఏవీపీ జలాశయం సామర్థ్యం 940 అడుగులు కాగా 938.40కు, పోర్‌బే జలాశయం సామర్థ్యం 934 అడుగులుండగా 920.3 అడుగులకు చేరింది. ఈ అయిదు జలాశయాల్లో నీరు గరిష్ఠ స్థాయికి చేరడంతో కాంప్లెక్స్‌లో విద్యుత్తు ఉత్పత్తికి ఆటంకాలు ఉండవని జెన్‌కో కార్మికులు, ఇంజినీర్లు, ఉన్నతాధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఎండల తీవ్రతతో జలాశయాల్లో నీటి మట్టాలు గణనీయంగా పడిపోయాయి. సుమారు నెల రోజులపాటు విద్యుదుత్పత్తి నిలిచిపోయింది. జులై నుంచి ఈ ప్రాంతంలో వర్షాలు కురవడంతో జలాశయాల్లో నీటిమట్టాలు పెరుగుతూ వచ్చాయి. బుధవారం నాటికి నీటి నిల్వ సామర్థ్యానికి దగ్గరగా నీరు చేరింది. డొంకరాయి జలాశయంలో బుధవారం సాయంత్రానికి ఇన్‌ఫ్లో భారీగా పెరిగి గరిష్ఠ నీటిమట్టం 1,037 అడుగులకు చేరుకోవడంతో జెన్‌కో సివిల్ అధికారులు తొలిత మెయిన్ డ్యాం రెండు గేట్లను నాలుగు అడుగుల మేర ఎత్తి 9 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. అప్పటికీ నీటి తాకిడి తగ్గకపోతే మరో కొన్ని గేట్లను ఎత్తి 50 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తామన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ సమాచారాన్ని చింతూరు డివిజన్ పీవో చినబాబుకు, తహసీల్దార్, తదితరులకు తెలిపినట్లు వారన్నారు. ప్రస్తుతం డొంకరాయి జలాశయానికి ఇన్‌ఫ్లో అధికంగా ఉండడంతో అధికారులు నీటిమట్టాల స్థాయిని గమనిస్తూ అక్కడ 25 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తూ నాలుగువేల క్యూసెక్కుల నీటిని డొంకరాయి పవర్‌కెనాల్ ద్వారా పోర్‌బే జలాశయానికి పంపుతున్నట్లు సీఈ తెలిపారు.



వై.రామవరం మండలం చీడిపాకలు గ్రామం సమీపంలో గంజాయితో పట్టుబడిన వ్యక్తులను హాజరుపరిచి వివరాలు వెల్లడిస్తున్న అడిషనల్ ఎస్పీ అడ్నాన్ నయీం అస్మీన్ (వివరాలు ప్రధాన సంచికలో)

సముద్రంలో పడవ బోల్తా : ఒకరి మృతి

అయిదుగురు సురక్షితం



మృతుడు పోలీసు (దాచిన చిత్రం)

అమినాబాద్(కొత్తపల్లి), న్యూస్‌టుడే: వేటకు వెళ్లిన గంటలోనే బోటు బోల్తాపడి మత్స్యకారుడు మృతి చెందిన ఘటన అమినాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. కొత్తపల్లి మండలం అమినాబాద్ గ్రామానికి చెందిన కోడ పోలీసు(64), దైలపల్లి గంగరాజు, చొక్కా మసీన్, సోదే కాశీ, మల్లే దేవుడు, సూరాడ రాంబాబు అనే మత్స్యకారులు బుధవారం ఉదయం 5 గంటల సమయంలో సముద్రంలోకి వేటకు బయలుదేరారు. సుమారు కిలోమీటర్లు దూరం వెళ్లేసరికి ఒక్కసారిగా పెద్దకెరటాలు రావడంతో వారి బోటు బోల్తా పడింది. దీంతో బోటులో ఉన్న ఆరుగురు సముద్రంలో పడిపోయారు. ఈ ఘటనలో ఐదుగురు ఈదుకుంటూ సమీపంలో ఉన్న బోట్లును అందుకుని ప్రాణాలతో బయటపడగా కోడ పోలిసు మృతి చెందాడు. మృతుడికి ముగ్గురు సంతానం ఉండగా వారికి వివాహాలు చేశాడు. సమాచారం అందుకున్న కొత్తపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములవ్వాలి

ప్రీ రిపబ్లిక్‌డే పెరేడ్ ఎంపికల్లో 'నన్నయ' రిజిస్ట్రార్ అశోక్

రాజానగరం, న్యూస్‌టుడే: సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావడం ద్వారా విద్యార్థులు ఈ దశ నుంచే సేవాభావాన్ని అలవరచుకోవాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ టి.అశోక్ అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో బుధవారం ప్రీరిపబ్లిక్ పెరేడ్ - 2017 ఎంపికలు నిర్వహించారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని నన్నయ అనుబంధ కళాశాలల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులందరూ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎంపిక కార్యక్రమానికి హాజరైన విద్యార్థులనుద్దేశించి డా.అశోక్ మాట్లాడుతూ విద్యార్థులందరూ శారీరక, మానసిక దృఢత్వం కలిగి ఉండాలన్నారు. తద్వారా దేశానికి ఎక్కువ సేవలు అందించగలమన్నారు. వలంటీర్లకు ప్రత్యేక ఎంపిక బృందం ఆధ్వర్యంలో శారీరక, క్రీడల, కళల, సాహిత్యాలలో పోటీలు నిర్వహించారు. మొత్తం 192 మంది విద్యార్థులు ఈ ఎంపికలో పాల్గొనగా వివిధ పోటీలు నిర్వహించి 12 మందిని ఎంపిక చేసి ప్రీరిపబ్లిక్ డే పేరెడ్-2017కు పంపనున్నారు. వీరిలో ఆరుగురు విద్యార్థులను పూర్తిస్థాయిలో ఎంపిక చేస్తారు. ఈ ఎంపిక ప్రక్రియలో ఎన్‌ఎస్‌ఎస్ రీజినల్ డైరెక్టర్ ఆర్.గోకుల్ కృష్ణన్, రాష్ట్ర ప్రోగ్రామ్ అధికారి పి.రామచంద్రరావు, జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా.వెంకటకృష్ణారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రాంతీయ సమన్వయకర్త ఎన్.కిరణ్‌చంద్ర, డా.వరహాల దొర, డా.పి.ఎల్.నారాయణ, డా.ఆర్.జానకీరామ్, రాజేంద్రప్రసాద్, ఉభయ గోదావరి జిల్లాల ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు.



మార్చ్‌ఫాస్ట్ పోటీ నిర్వహిస్తున్నదృశ్యం

1 నుంచి అండర్-19 స్కూలుగేమ్స్ ఎంపికలు

భానుగుడి సెంటర్(కాకినాడ): ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ స్కూలు గేమ్స్ జిల్లా జట్టు ఎంపికలు ఈనెల 1న ప్రారంభమై అక్టోబరు 10 వరకు వివిధ క్రీడాంశాల్లో జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు అండర్-19 స్కూలుగేమ్స్ కార్యదర్శి వై.తాతబ్బాయి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1న రామచంద్రాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాస్కెట్‌బాల్, చెస్, టేబుల్‌టెన్నిస్, 4న కాకినాడ జిల్లా క్రీడామైదానంలో వెయిట్‌లిఫ్టింగ్, బాక్సింగ్, రోలార్‌స్కేటింగ్(రాజాట్యాంకు), 6న ఫుట్‌బాల్, బేస్‌బాల్, క్రికెట్, లాన్‌టెన్నిస్, షటిల్, 14న రామచంద్రాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాల్‌బ్యాడ్మింటన్, సాఫ్ట్‌బాల్, త్రోబాల్, టెన్నికాయిట్, 16న కాకినాడ ఐడియల్ జూనియర్ కళాశాలలో కబడ్డీ, ఖోఖో, హ్యాండ్‌బాల్, వాలీబాల్, అక్టోబరు 10న రంగరాయ వైద్యకళాశాల క్రీడామైదానంలో అథ్లెటిక్స్, హాకీ క్రీడాంశాల్లో పోటీలు జరుగునని వై.తాతబ్బాయి తెలిపారు. క్రీడాకారులు హాజరయ్యేటప్పుడు ఫొటో, ఆధార్‌కార్డు జిరాక్సులు తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలన్నారు. ఆసక్తిగల క్రీడాకారులను కళాశాల ప్రిన్సిపల్ పంపించాలని స్కూలుగేమ్స్ అధ్యక్షుడు, జిల్లా ఒకేషనల్ విద్యాశాఖాధికారి కె.హబ్బిరాణి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సింగంపల్లి (రంగంపేట), న్యూస్‌టుడే : రంగంపేట మండలం సింగంపల్లిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాయుడు గుబ్బాలు (50) మృతి చెందారు. వ్యవసాయ పనులు ముగించుకుని సైకిల్‌పై ఇంటికి వస్తున్న గుబ్బాలును రాజమహేంద్రవరం నుంచి గొల్లల మామిడాడ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన క్షతగాత్రుడిని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి ఆటోలో తీసుకెళ్లగా మృతి చెందారు. డ్రైవరు నిర్లక్ష్యంగా, మితిమీరిన వేగంగా బస్సు నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగి తన తండ్రి మృతి చెందాడని మృతుడి కుమారుడు రాయుడు రాధాకృష్ణ ఆరోపించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సైలు సూర్యప్రసాద్, రామకృష్ణ చెప్పారు.

బ్యాంకుకు నష్టం తెచ్చిన కేసులో జైలు

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: అధికార దుర్వినియోగానికి పాల్పడి బ్యాంకుకు నష్టం వాటిల్లేటట్టు చేసిన బ్యాంకు మేనేజరుకు, ఇద్దరు వ్యాపారులకు ఒక్కొక్కరికి రెండేళ్ల చొప్పున జైలుశిక్షతో పాటు బ్యాంకు మేనేజరుకు రూ. 6 వేలు, వ్యాపారులిద్దరికీ చెరో రూ. 8 వేల చొప్పున జరిమానా విధిస్తూ రెండో అదనపు సీబీఐ కేసుల ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి తీర్పునిచ్చారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలులోని స్టేట్‌బ్యాంకు శాఖ మేనేజరుగా 2009-10కాలంలో పసరకొండ వెంకటరామసుబ్రహ్మణ్యం విధులు నిర్వర్తించేవారు. అదే ప్రాంతానికి చెందిన వ్యాపారులు సబ్బెళ్ల వీరవెంకటసత్యనారాయణ, సబ్బెళ్ల గంగాలక్ష్మిలతో కలసి నేరపూరిత కుట్రకు పాల్పడి, బ్యాంకు నిబంధనలకు విరుద్ధంగా రూ. 1.02 కోట్లకు పైగా రుణాలు పొందారు. వీరి చర్యల వల్ల బ్యాంకుకు రూ. 98.78 లక్షల నష్టం వాటిల్లింది. దీనిపై విశ్వసనీయ సమాచారం అందటంతో సీబీఐ రంగంలోకి దిగి నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితులకు పైవిధంగా శిక్ష విధించారు.

గోదావరికి వరద తాకిడి

ధవళేశ్వరం: గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇటీవల విస్తారంగా కురిసిన వర్షాల కారణంగా శబరి, ఇంద్రావతి నదులు, ఎగువ ప్రాంతమైన పేరూరు వద్ద వరదనీరు వస్తోంది. భద్రాచలం వద్ద గరిష్ఠంగా 24.2 అడుగుల నీటిమట్టం నమోదుకాగా, ధవళేశ్వరం ఆనకట్ట వద్ద 10.80 అడుగులు కొనసాగుతుంది. బుధవారం సాయంత్రం 7 గంటలకు ధవళేశ్వరం, ర్యాలీ, మద్దూరు, విజ్జేశ్వరం ఆర్మ్‌ల్లో 175 గేట్లను 0.50 మీటర్ల మేర ఎత్తి సముద్రంలోకి 2,59,283 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు హెడ్‌వర్క్స్ ఈఈ కృష్ణారావు తెలిపారు. తూర్పుడెల్టాకు 2,900, మధ్యడెల్టాకు 2,300, పశ్చిమడెల్టాకు 3,500 క్యూసెక్కులు చొప్పున సాగు అవసరాలకు వదిలారు.

(మొదటి పేజీ తరువాయి) వైద్యకళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములో ఈవీఎంలను భద్రపరిచారు. ఇక్కడ పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. మధ్యాహ్నానికి

ఎవరి ధీమా వారిది

ఫలితాలు వెల్లడవుతాయి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తరువాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో తెదేపా నంద్యాల, కాకినాడ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గెలుపే లక్ష్యంగా పార్టీ నేతలను మోహరించింది. పోలింగ్ ముగిసిన వెంటనే తెదేపా పోటీ చేసిన 39 డివిజన్లలో పరిస్థితిని అక్కడ బాధ్యతలు నిర్వర్తించిన నేతలు అంచనా వేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు నివేదిక పంపారు. నంద్యాలలో తెదేపాకు ఘన విజయం లభించినట్లే కాకినాడలోనూ ఫలితాలు ఉంటాయని తెలుగుదేశం నాయకులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ పురపాలక, నగర పాలక ఎన్నికల్లో గత మూడు పర్యాయాలు తెదేపా ఓటమి చెందిన పరిస్థితిలో ఈ ఎన్నికల్లో విజయం ద్వారా తమ సత్తాచాటనున్నామని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. మంగళవారం పోలింగ్ ముగిశాక ప్రతి డివిజన్‌లో పోలింగ్ సరళిని విశ్లేషించుకున్న తెలుగుదేశం నేతలు విజయం పట్ల పూర్తి నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పోలింగ్ అనంతరం వైకాపా నేతలు కూడా డివిజన్ల వారీగా తమ బలాలు, బలహీనతలపై విశ్లేషించుకుంటున్నారు. ఇలా ఉండగా ఎన్నికల ఫలితాలపై పలువురు జోరుగా పందేలు కాస్తున్నారు. డివిజన్ల వారీగా అభ్యర్థులు ఎవరు గెలుస్తారనే దానిపై అధిక శాతం మంది బెట్టింగులకు దిగుతున్నట్లు తెలిసింది. దీనికితోడు తెదేపా, వైకాపాలకు ఎన్ని డివిజన్లు వస్తాయన్న దానిపై కూడా పందేలు కాస్తున్నారు.



చిత్రలేఖనంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

చిన్నారులు.. చిత్రలేఖనంలో దిట్టలు

ప్రత్యేక శిక్షణ ఇస్తున్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు

న్యూస్‌టుడే, ఆర్.బి.పట్నం,(పెద్దాపురం రూరల్)

విద్యతోపాటు పలు రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే తమకు ఇష్టమైన రంగాల్లో నైపుణ్యం సాధిస్తారు. మండలంలోని ఆర్.బి.పట్నం గ్రామం జిల్లాప్రజాపరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఇదే సూత్రాన్ని పాటిస్తున్నారు. ఆర్.బి.పట్నం పాఠశాలలో చదువుతోపాటు చిత్రలేఖనంపై ఆసక్తి ఉన్న చిన్నారులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ పాఠశాల విద్యార్థులు మండలస్థాయి పోటీలు మొదలుకొని జిల్లాలోని పలుప్రాంతాల్లో జరుగుతున్న చిత్రలేఖనం పోటీల్లో పాల్గొని బహుమతులు సొంతం చేసుకుంటున్నారు. విద్యార్థులను బృందాలుగా ఏర్పాటు చేసి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్స్ బూసి తరుణ్, కాలేపు చినవీర్రాజు పర్యవేక్షణలో ఉదయం ఒక గంట, పాఠశాల ముగిసిన తర్వాత మరో గంటసేపు శిక్షణ ఇస్తున్నారు. బొమ్మలను ఎలా గీయాలనే దానిపై మెలకువలను నేర్పిస్తూ నైపుణ్యం పెంచుతున్నారు. 7వ తరగతి నుంచి 10వ తరగతి చదువుకునే విద్యార్థుల వరకు చిత్రలేఖంలో శిక్షణ పొందుతున్నారు. మూడేళ్లుగా డివిజన్ స్థాయిలో జరిగే చిత్రలేఖనం పోటీల్లో ఈ పాఠశాలలోని విద్యార్థులే విజయం సాధిస్తున్నారు. ప్రధానంగా విద్యార్థులకు కార్టూన్ చిత్రాలు, ఊహా చిత్రాలు, ప్రముఖుల చిత్రాలను నిపుణులు ఎలా వేస్తారో ఎలాంటి మెలకువలు పాటిస్తారో అనే దానిపై కంప్యూటర్‌లో వీడియోలను ప్రదర్శిస్తూ చిన్నారులకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో జిల్లా విద్యాశాఖ నిర్వహిస్తున్న పలు చిత్రలేఖనం పోటీల్లో చిన్నారులు మంచి ప్రతిభ కనబరిచి ఉన్నతాధికారుల మన్ననలను పొందుతున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖరరావు కూడా అన్ని సౌకర్యాలు కల్పించడంతో విద్యార్థులు మరింత రాణిస్తున్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న తంటపురెడ్డి రత్నకుమారి, పేపకాయల చందు, బట్రెడ్డి చందు, పల్లా అనిత, పాము రాజీ, కంటిపూడి శ్రావణి, ఉల్లింకల రాజమణికంఠ, తాటికొండ అప్పన్న అనే విద్యార్థులు ఇప్పటికే జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి విజయ పతాకాన్ని ఎగురవేశారు.



రాజమణికంఠ గీసిన చిత్రం

విద్యార్థులు సాధించిన విజయాలు

- 2014లో కాకినాడలో జిల్లా విద్యాశాఖాధికారులు నిర్వహించిన జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ స్థానం.
- 2015లో 65వ వనమహోత్సవానికి సంబంధించి నిర్వహించిన జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీల్లో తంటపు రెడ్డి రత్నకుమారి అనే విద్యార్థిని ప్రథమస్థానం సాధించింది.
- 2015 జనవరి 25వ తేదీన ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో పేపకాయల చందు రెండో స్థానంలో నిలిచాడు.
- 2016లో విద్యాశాఖ నిర్వహించిన డివిజన్‌స్థాయి పోటీల్లో 'కృష్ణా తీరం వెంట రాజధాని నిర్మాణం'పై గీసిన చిత్రానికి బట్రెడ్డి చందు ప్రథమ స్థానంలో నిలిచాడు.
- ప్రతి ఏడాది మండల విద్యాశాఖాధికారులు నిర్వహించే మండలస్థాయి పోటీల్లోనూ ప్రథమ స్థానాల్లో నిలుస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు.



అప్పన్న గీసిన చిత్రం

మంచి చిత్రకారుడిగా గుర్తింపు పొందాలి



పాఠశాలలో ఉపాధ్యాయులు చిత్రలేఖనంలో బాగా శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటి వరకు సాధారణమైన బొమ్మలను గీయడంలో శిక్షణ పొందాను. ప్రస్తుతం కార్టూన్ చిత్రాలు, ప్రముఖుల చిత్రపటాలు గీయడంలో శిక్షణ పొందుతున్నాను. మండల స్థాయిలో జరిగే పలు పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించాను. భవిష్యత్తులో మరింత శిక్షణ పొంది మంచి చిత్రకారుడిగా గుర్తింపు పొందాలనేదే నా కోరిక.

- ఉల్లింకల రాజ మణికంఠ, 8వ తరగతి.

చిత్రలేఖనం అంటే ఇష్టం




చిన్నప్పటి నుంచి నాకు చిత్రలేఖనం అంటే ఇష్టం. పాఠశాలలో సంవత్సరం నుంచి శిక్షణ పొందుతున్నాను. ఏ బొమ్మలను ఎలా గీయాలి ఎలాంటి మెలకువలను పాటించాలి అనే దానిపై ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారు. ప్రస్తుతానికి అన్ని రకాల చిత్రాలను గీయగలుగుతున్నాను. భవిష్యత్తులో మరిన్ని మంచి చిత్రాలు గీసి చిత్రలేఖనంలో రాణించాలనుకుంటున్నాను.

- తాటికొండ అప్పన్న, 8వ తరగతి

నైపుణ్యాలకు పదును

ఆర్ట్స్ కళాశాలలో ప్రత్యేక శిక్షణ కేంద్రం ఏర్పాటు



ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల



నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు



న్యూస్‌టుడే, దేవీచౌక్(రాజమహేంద్రవరం)

ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఆధునిక వసతులతో ఏపీఎస్‌ఎస్‌డీసీ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఏటా 600 మందికి వివిధ అంశాల్లో శిక్షణ ఇవ్వడంతోపాటు 300 మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. జేకేసీకి అనుబంధంగా కళాశాలలోని 3,700 మంది విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటుచేసినా బయటవారికి కూడా అవకాశం కల్పించనున్నారు. ఇప్పటికే జేకేసీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు దీని ద్వారా మరిన్ని అవకాశాలను అందిపుచ్చుకోనున్నారు. ఈ శిక్షణ కేంద్రంలో ఆన్‌లైన్ ద్వారా కూడా శిక్షణ పొందే అవకాశం కల్పించారు. ఏపీఎస్‌ఎస్‌డీసీ సుమారు రూ.10 లక్షలతో ఆధునిక వసతులతో ఏర్పాటుచేసిన ఈ కేంద్రంలో 30 ల్యాప్‌టాప్‌లు, 30 ట్యాబ్‌లు, రెండు 40 సెంమీ ఎల్‌సీడీ టీవీలు, ఒక ప్రింటర్, 1 కేవీ సోలార్ పవర్ సదుపాయం ఏర్పాటు చేశారు. శిక్షణ కేంద్రం ఏర్పాటుతోపాటు ఇతర సదుపాయాలు, సిబ్బంది, ఫ్యాకల్టీలకు వేతనాలతో కలిసి ఏడాదికి సుమారు రూ.30 లక్షలు ఖర్చు చేయనున్నారు. శిక్షణ కేంద్రం నిర్వహణ కోసం ఇద్దరు ఉద్యోగులను కూడా నియమించనున్నారు. ఏడాదికి ఆరు బ్యాచ్‌ల చొప్పున భావ వ్యక్తీకరణ, బృందచర్చలు, బ్యాంకింగ్‌రంగం, భాషా పరిజ్ఞానం, టీసీఎస్, టిస్ వంటి పోటీ పరీక్షలకు 45 రోజుల నుంచి 180 రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఇప్పటికే 500 మంది శిక్షణ పొందగా మరో 150 మంది వివిధ అంశాల్లో తర్ఫీదు పొందేందుకు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఏపీఎస్‌ఎస్‌డీసీ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పారిశ్రామిక, వాణిజ్య, సేవా సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆయా సంస్థల ద్వారా జాబ్ మేళాలు నిర్వహించి శిక్షణ పొందిన అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించనున్నారు. జేకేసీ ద్వారా వివిధ అంశాల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు కళాశాల తరఫున ధ్రువపత్రాలు అందిస్తుండగా నైపుణ్యాభివృద్ధి సంస్థలో శిక్షణ పొందిన అభ్యర్థులకు ఏపీఎస్‌ఎస్‌డీసీ ఆయా కోర్సులకు సంబంధించిన సర్టిఫికెట్లను అందజేస్తుంది. అభ్యర్థులకు స్థానిక ఫ్యాకల్టీతోపాటు హైదరాబాద్ నుంచి ఆన్‌లైన్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నారు. ఆన్‌లైన్ శిక్షణ కోసం త్వరలో విజయవాడలో స్టూడియో ఏర్పాటు చేయనున్నారు.

ఇప్పటికే శిక్షణ పొందిన అభ్యర్థులు

గ్రూప్-2	- 90 మంది
టీసీఎస్	- 70 మంది
టిస్	- 200 మంది
భావ వ్యక్తీకరణ	- 150 మంది

ఉద్యోగ అవకాశాలకు ఊతం



ఏ ఉద్యోగానికైనా భావ వ్యక్తీకరణ నైపుణ్యం తప్పనిసరి. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ అవకాశాలున్నప్పటికీ తగిన నైపుణ్యం లేకపోవడం వల్ల వాటిని అందిపుచ్చుకో లేకపోతున్నారు. కేవలం డిగ్రీ, పీజీ, సర్టిఫికెట్ ఉండి భావవ్యక్తీకరణ, భాషా పరిజ్ఞానం లేకపోతే ఏ సంస్థ కూడా ఉద్యోగాల్లోకి తీసుకోదు. ప్రస్తుతం కళాశాలలో ఏర్పాటుచేసిన నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా విద్యార్థులకు ఇష్టమైన రంగాల్లో శిక్షణ తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. వెంటనే ఉద్యోగాల్లో చేరకపోయినా భవిష్యత్తులో ఈ శిక్షణ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది.

-డాక్టర్ ఆర్.డేవిడ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపల్

అందుబాటులో ఆధునిక సౌకర్యాలు



కళాశాలలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏర్పాటుతో విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు వంటి ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. డిగ్రీ తర్వాత ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. వివిధ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుంది. ఏటా 200 నుంచి 300 మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది.

-డాక్టర్ బి.పి.నరసారెడ్డి, శిక్షణ కేంద్రం కో-ఆర్డినేటర్

దాతల సాయం.. చదువుకు ఊతం

ఎంత సంపాదించామన్న దానికంటే.. ఎంత సంతృప్తిగా ఉన్నామన్నదే ముఖ్యమని కొందరు నమ్ముతారు.. సేవలో తృప్తి ఉంటుందంటారు.. అందుకే తాము సంపాదించిన దాంట్లో ఎంతో కొంత సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తుంటారు. అందులో కొందరు సొంతూరికి ఎంతో కొంత మంచి చేయాలన్న తలంపుతో ముందుకు సాగుతున్నారు. అలాంటి వారిలో కొందరు విద్యా రంగాన్ని ఎంచుకుని పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తూ, విద్యార్థులను ప్రోత్సహిస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.



ప్రతిభా వంతులకు పురస్కారం అందిస్తున్న ట్రస్టు నిర్వాహకుడు రామిశెట్టి నాగేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు కాశిబాబు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: చిన్నప్పుడు చదువుకునేందుకు, పుస్తకాలు కొనేందుకు స్థోమత లేదు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో చదువుకు అమ్మమ్మ ప్రోత్సాహం తోడైంది. నేడు ఆ అమ్మమ్మ పేరుతోనే విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు రామిశెట్టి నాగేశ్వరరావు. కిర్లంపూడి మండలం సోమవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి వరకు చదివిన నాగేశ్వరరావు చదువులో రాణిస్తూ ముందుకు సాగడంతో ఉన్నత చదువులు సాకారమయ్యాయి. ఎంటెక్ పూర్తిచేసి ఇంజినీర్‌గా దుబాయ్‌లో పనిచేస్తున్నారు. తన అమ్మమ్మ పేపకాయల చెల్లయ్యమ్మ పేరున ట్రస్టు ఏర్పాటు చేశారు. చదువులో ప్రతిభకనబరిచే విద్యార్థులను, ఆర్థిక పరిస్థితి బాగలేని విద్యార్థులను గుర్తించి వారికి ఆర్థిక సహకారం అందజేస్తున్నారు. ఆరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏటా 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు, ప్రశంసాపత్రం, షీల్డు అందజేస్తూ ప్రోత్సహిస్తున్నారు. స్వగ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరుపేద కుటుంబాల నుంచి వచ్చి చదువులో బాగారాణిస్తున్న విద్యార్థులను గుర్తించి వారికి రూ.5వేల వంతున ఆర్థిక సహాయం అందిస్తున్నారు. రూ. మూడు లక్షలు పేపకాయల చెల్లయ్యమ్మ మెమోరియల్ ట్రస్ట్‌పేరున సోమవరం గ్రామంలోని గోదావరి గ్రామీణ బ్యాంకులో డిపాజిట్ చేశారు. ఈ విధంగా దీనిపై వచ్చే వడ్డీకి మరో రూ.27 వేలు కలిపి విద్యార్థులకు అందజేస్తున్నారు.

ట్రస్టుసేవలను విస్తరించాలనుకుంటున్నాం



పేపకాయల చెల్లయ్యమ్మ మెమోరిల్ ట్రస్టు ద్వారా పదేళ్లుగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాం. గ్రామానికి ఇంకా ఏదో ఒకటి చేయాలనే తపన ఉంది. ప్రతినెల జీతంలో ఇంకొంత మొత్తం పక్కన పెట్టి వైద్య సేవలు గ్రామస్థులకు అందుబాటులో ఉండేలా సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఉంది. దీనిపై కుటుంబ సభ్యులతో చర్చించి అమలు చేస్తాం. అలాగే గ్రామంలో అత్యంత నిరుపేద రైతు కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించేందుకు ప్రణాళిక తయారు చేస్తునానం.

- రామిశెట్టి నాగేశ్వరరావు, పేపకాయల చెల్లయ్యమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఫౌండర్, సోమవరం

అడిగిందే తడవుగా ఆదుకుంటూ...

పెద్దాపురం రూరల్: తాను చదువుకున్న పాఠశాలకు అన్ని సౌకర్యాలను కల్పించే దిశగా ఆర్.బి.పట్నం గ్రామానికి చెందిన ఆదర్శ రైతు నిమ్మలపూడి శేషగిరిరావు కృషి చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించి పాఠశాలను అభివృద్ధి చేయాలని సంకల్పించి ఆదిశగా అడుగులు వేస్తున్నారు. నాలుగేళ్లుగా ఆయన సేవలను మరింత విస్తృతం చేశారు. సుమారు రూ.6 లక్షలకు పైగా వెచ్చించారు. నాలుగేళ్ల క్రితం జడ్పీ ఉన్నత పాఠశాలకు రెండు కుట్టు మిషన్లు అందజేశారు. విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంతో ఎంబ్రాయిడరీ, ఆధునిక కుట్టుమిషన్లు అందజేశారు. ప్రతి ఏడాది నిపుణులతో ఉచిత కంటి పరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. 2015-16 విద్యాసంవత్సరంలో సొంత డబ్బులతో 400 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించి అందజేశారు. పాఠశాలలో డిజిటల్ తరగతులను నిర్వహించేందుకు రూ.55 వేలు విలువగల ఎల్‌ఈడీ ప్రొజెక్టర్, తెరను ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రావుకు అందజేశారు. గ్రామంలోని ఎంపీపీ పాఠశాల మొదటి అంతస్తు, రెండో అంతస్తులకు లక్షల రూపాయలు వెచ్చించి ఇనుపగ్రిల్స్‌ను, గేట్లు ఏర్పాటు చేశారు. ఆయన చేస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకొని మరికొంత మంది గ్రామపెద్దలు పాఠశాలకు ఇటీవల రెండు కంప్యూటర్లు కూడా బహూకరించారు. భవిష్యత్తులో తమ కుమారులు, కుమార్తెల సాయంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు శేషగిరిరావు తెలిపారు.



ప్రధానోపాధ్యాడికి ప్రొజెక్టర్‌ను అందజేస్తున్న దాత నిమ్మలపూడి శేషగిరి రావు



విద్యానిధిపై వచ్చిన వడ్డీ సొమ్మును పదో తరగతిలో 10గ్రేడు సాధించిన దేవీమనీషాకు అందజేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

విద్యార్థుల ప్రోత్సాహానికి 'విద్యానిధి'

గోకవరం: విద్యార్థుల మధ్య పోటీ పెంచి మెరుగైన ఫలితాలు సాధించేందుకు రంపయర్రంపాలెం జడ్పీఉన్నత పాఠశాలలో 'విద్యానిధి'ని ఏర్పాటు చేశారు. పదోతరగతి ఫలితాలలో ఏటా మొదటి, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఈ నిధిపై వచ్చిన వడ్డీని అందజేస్తున్నారు. ఈవిధానాన్ని చూసి ముచ్చటపడిన మరికొందరు స్థానికులు తమ వంతు సహకారం అందిస్తున్నారు. రంపయర్రంపాలెం జడ్పీఉన్నత పాఠశాలలో 2013వ సంవత్సరంలో 'విద్యానిధి' పేరిట కార్యక్రమాన్ని చేపట్టారు. అప్పట్లో రూ.10వేలతో గోకవరం ఇండియన్ బ్యాంకులో పాఠశాల తరఫున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. దీనిపై సంవత్సరం మొత్తం మీద వచ్చిన వడ్డీని పదోతరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఇస్తామని ప్రకటించారు. ఈ విధానం నచ్చిన పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించడం ప్రారంభించారు. రూ.10 వేలతో ప్రారంభమైన విద్యానిధి రూ.లక్షకు చేరింది. హన్నా విద్యాసంస్థల అధినేత సువర్ణకుమార్ పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి ఏటా రూ.10వేలు వంతున అందజేస్తుండగా స్థానికులు మరో రూ.3వేలు నేరుగా అందజేస్తున్నారు. విద్యానిధిని దాతల సహకారంతో రూ.5లక్షలకు చేర్చేందుకు కృషిచేస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోలా సత్యనారాయణ తెలిపారు. ఈ నిధిని చేజిక్కించుకునేందుకు విద్యార్థులు పోటీ పడుతున్నారు. దీంతో నాలుగేళ్లుగా పదో తరగతి ఫలితాలలో ఉత్తీర్ణతశాతం 95 శాతంపైబడగా ఈ ఏడాది నూరుశాతం ఫలితాలు వచ్చాయి.

ఉపాధికి ఆధారం



పట్టు దారం తీసే యంత్రంతో శిక్షణ పొందుతున్న మహిళలు

చింతూరు, న్యూస్‌టుడే

మన్యంలో కొత్తగా మరో ఉపాధి మార్గం నిరుద్యోగులు, ఔత్సాహికుల ముంగిట నిలిచింది. ఈ ప్రాంతంలో పట్టు దారం తీసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. దీంతో కొంత మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. చింతూరు, రంపచోడవరం ఐటీడీఏల పరిధిలో పండిస్తున్న దసలీ పట్టు కాయలను ప్రస్తుతం ఇక్కడి గుత్తేదారులు ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. తాజాగా సెంట్రల్ సిల్క్ బోర్డు పట్టు కాయల నుంచి తేలికగా దారం తీసేందుకు ఒక పరికరాన్ని చేసింది. దీని ఆధారంగా పట్టు కాయల నుంచి దారం తీసేందుకు రైతులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీంతో మన్యంలో పట్టు పండించే రైతులు తేలికగా పట్టు దారం తీసి విక్రయించే అవకాశం కలుగ నుంది.

చింతూరు ఐటీడీఏ పరిధిలో...

చింతూరు ఐటీడీఏ పరిధిలోని చింతూరు, వరరామచంద్రపురం, కూనవరం మండలాల్లో 45 గ్రామాల్లో 900 మంది రైతులు ఏటా 35 లక్షల పట్టు కాయలు పండిస్తున్నారు. వీరు పండించిన పట్టు కాయలను ఇతర రాష్ట్రాల్లోని పట్టు దారం తీసే గుత్తేదారులు కొనుగోలు చేస్తున్నారు. దీని వల్ల రైతులు ఎక్కువ లాభాలు పొందలేకపోతున్నారు. ఒక కాయకు కేవలం రూపాయి మాత్రమే ధర పలుకుతోంది. ఈ నేపథ్యంలో చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చినబాబు ఇటీవల పట్టు పెంపకం ప్రాంతాలను సందర్శించి పట్టు నుంచి దారం తీసే ప్రక్రియ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. దీంతో సెంట్రల్ సిల్క్ బోర్డు నూతనంగా తయారు చేసిన బినియాద్ రోలింగ్ మెషిన్‌ను ఈ ప్రాంతానికి తీసుకువచ్చింది. వీటి వినియోగంపై ఐటీడీఏ పరిధిలోని పట్టు రైతులకు శిక్షణ ఇస్తున్నారు.

ఎలా తీస్తారంటే..

రైతులు పండించిన పట్టు కాయలను ఉడకబెట్టి ఆ యంత్రం ద్వారా దారాన్ని తీస్తారు. పట్టు కాయలు మునిగే వరకు ఒక పాత్రలో నీరు పోసి ఒక లీటరు నీటికి 6 గ్రాముల బట్టల సోడా, 5 గ్రాములు వంట సోడా కలిపి ఉడకబెట్టి చల్లారిని తరువాత యంత్రం సహాయంతో దారాన్ని తీస్తారు. వెయ్యి కాయలకు సుమారు 800 గ్రాముల సిల్క్ వస్తుందని అధికారులు చెబుతున్నారు. రోజూ 300 గ్రాముల దారం తీసే అవకాశం ఉంటుంది. మూడు, నాలుగు రోజుల్లో కేజీ దారం తీసే అవకాశం ఉంటుంది. దీనికి సుమారు రూ. 4వేల వరకు ధర పలుకుతుంది.

మంచి అవకాశం కల్పించారు



ఇప్పటి వరకు పట్టు కాయలు అమ్ముకునే వాళ్లం. ఇప్పుడు పట్టు దారం తీసే అవకాశం కల్పించారు. దీంతో మేం నేరుగా దారం తీస్తే అధికంగా ధర వస్తుంది. పట్టు కాయలు అమ్ముకునేందుకు వ్యాపారుల గురించి ఎదురు చూడాల్సిన అవసరం లేదు. నాణ్యమైన దారం తీసి అమ్ముకుంటే మంచి ధర వచ్చే అవకాశం ఉంది.

-మడకం కాంతమ్మ, ఎర్రంపేట, చింతూరు మండలం

దారమంటే ఏదో అనుకున్నా



వస్త్రాలకు ఉపయోగపడే దారం ఎలా ఉంటాదో అనుకునే వాళ్లం. మేమే దారం తీయడానికి అవకాశం వచ్చింది. ఇది సంతోషకరమైన విషయం. కొన్నేళ్లు పట్టు కాయలు పండించి అమ్ముకుంటున్నాం. ఇక నుంచి తామే దారం తీసే అవకాశం వచ్చింది.

-బీరబోయిన వీరమ్మ, ఎర్రంపేట, చింతూరు మండలం

పేదింట క్రీడా ఆణిముత్యం

కరాటేలో రాణిస్తున్న ప్రభుత్వ పాఠశాల బాలిక

న్యూస్‌టుడే, కొంతమూరు(క్వారీ సెంటర్)



నేర్చుకోవాలనే తపన, ఆసక్తి ఉంటే మనం అనుకున్న రంగంలో రాణించవచ్చు. కుటుంబ పరిస్థితులు, ఇతరత్రా కారణాలు ఏవీ ఆటంకం కలిగించవు. ఇందుకు ఉదాహరణే రాజమహేంద్రవరం గ్రామీణ మండలం కొంతమూరుకు చెందిన పాలిన యశ్వంతి. చదువుతూనే కరాటేలోనూ ప్రతిభ చూపుతోంది. తల్లిదండ్రులు శ్రీనివాసు, మంగతాయారు. తండ్రి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. యశ్వంతి ప్రస్తుతం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. 2016లో రాజమహేంద్రవరం నుంచి వచ్చిన శిక్షకుడు తమ పాఠశాలలో విద్యార్థులకు కరాటేపై తర్ఫీదు ఇచ్చేవారు. దీంతో యశ్వంతి కరాటేపై మక్కువ పెంచుకుంది. అయితే ఈ కార్యక్రమం మూడు నెలల తర్వాత ముగిసింది. అనంతరం కొంతమూరులో శిక్షణ పొందేందుకు సౌకర్యం లేకపోయినా అనుకున్న విజయాన్ని సాధించడానికి ప్రతి రోజూ ఉదయం రాజమహేంద్రవరం వెళ్లి తమ గురువు శీలం వెంకటరావు దగ్గర సుమారు రెండు గంటల పాటు కరాటే సాధన చేస్తుంది. అనంతరం అక్కడ నుంచి వచ్చి పాఠశాలకు వెళ్తుంది. ఇటీవల మంగళగిరిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్-2017లో పాల్గొంది. ఈ పోటీలకు సుమారు 500 మంది వరకు హాజరయ్యారు. యశ్వంతి తనదైన శైలిలో ప్రతిభచూపి జూనియర్ కేటగిరి(ఎ)లో ద్వితీయ స్థానం దక్కించుకొని ఆరెంజ్ బెల్టును కైవసం చేసుకుంది. ప్రతిభకు పేదరికం అడ్డురాదని నిరూపించింది. అయితే బ్లాక్ బెల్టు సాధించడమే లక్ష్యంగా కృషి చేస్తుంది. ప్రస్తుతం కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్నా రాబోయే రోజుల్లో మరింత శ్రమించి పతకాలు సాధిస్తానని చెబుతోంది. ప్రస్తుతం పదో తరగతి కావడంతో చదువుపై ఆ ప్రభావం పడకుండా రెండింటినీ సమన్వయం చేసుకుంటూ మరింత కష్టపడుతోంది. ఈ చిన్నారిలోని క్రీడాసక్తిని గమనించిన తల్లిదండ్రులు ఆమెను ప్రోత్సహిస్తున్నారు. పోలీసు అధికారిణి కావడమే తన లక్ష్యమని యశ్వంతి చెబుతోంది.




సాధించిన పతకాలతో యశ్వంతి



జీవితం అంటేనే పోరాటం, అది ఎప్పుడూ ధర్మం వైపునే ఉండాలి
– గౌతమ బుద్ధుడు

వడ్రంగి పిట్ట దాని ముక్కుతో చాలా వేగంగా చెట్టుకు రంధ్రం చేసేయగలదు. ఒక్క సెకనులో అది ఏకంగా 20 సార్లు చెట్టుని పొడిచేయగలదంటే నమ్మగలరా?



పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!

■ ఎవరీ పిల్లాడు? మన పేజీలోకి ఎందుకొచ్చాడు?

బోలెడు ఆసనాలు నేర్పించే యోగా గురువు. ఇంత వరకే అయితే చెప్పక్కర్లేదు. మన దగ్గర చిన్నారులు యోగా నేర్చుకోవడం మామూలే కావచ్చు. కానీ ఈ అబ్బాయిది మనదేశమే కాదు. అందుకే మన పేజీలోకి వచ్చాడు మరి.

■ మరి పేరేంటీ? ఊరేంటీ?

ఈ అబ్బాయి పేరు అడమ్ అవిన్. వయసు పదమూడేళ్లు. ఉండేది అమెరికా ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడెర్‌డేల్.

■ అసలీ అబ్బాయి యోగా ఎక్కడ నేర్పిస్తాడు?

పొద్దున్నే టీవీలో యోగా నేర్పించడం చూసే ఉంటారుగా. అలా ఈ పిల్లాడు కూడా ఇక్కడి 'చిల్డ్రన్స్ టెలివిజన్ నెట్‌వర్క్'లో చిన్నారులకు యోగాసనాలు చెబుతుంటాడు. ఈ కార్యక్రమానికి 'వుఫ్ శాంతి' అని పేరు కూడా పెట్టారు. పిల్లలకు బొమ్మలంటే తెగ ఇష్టం కదా... అందుకే అడమ్... పెద్ద కుక్కబొమ్మలాంటి దుస్తులు వేసుకుని టెడ్డీబేర్‌లా వస్తాడు. కెమెరా ముందు అక్కడున్న చిన్నారులకు రకరకాల ఆసనాలు నేర్పిస్తాడు. మంచి మంచి విషయాలు చెబుతుంటాడు.

ప్రస్తుతం అక్కడ ప్రసారమయ్యే ఈ యోగా కార్యక్రమానికి ఆదరణ బాగా పెరిగిపోయిందట. అందుకే త్వరలో అమెరికా మొత్తం ప్రసారాలు చేయనున్నారు. ఫ్లోరిడాలో 'అతి చిన్న యోగా గురువు'గా పేరు తెచ్చేసుకుని ఫేస్‌బుక్‌ల్లాంటి వాటిల్లో వేల మంది అభిమానుల్ని తెచ్చేసుకున్నాడీ బుల్లి గురువు. అంతేకాదూ... చిన్నారుల ఆసుపత్రులకు వెళ్లి వాళ్లు సంతోషంగా ఉండటానికి సరదాగా యోగాసనాలు నేర్పిస్తున్నాడట.

■ ఇంతకీ అడమ్‌కీ యోగాపై ఆసక్తి ఎలా వచ్చింది?

అడమ్ వాళ్ల తాతయ్య 'నువ్వు నవ్వితే ప్రపంచమూ నవ్వుతుంది', 'నవ్వుతూ కృతజ్ఞతలు చెప్పాలి', 'మంచిగా ఆలోచిస్తే మంచే జరుగుతుంది' అనే మూడు మంత్రాలు చెప్పాడట. వాటి ప్రాముఖ్యతను అందరికీ చెప్పడానికి ఈ అబ్బాయి యోగా నేర్చుకుని పిల్లలకు చెప్పడం మొదలుపెట్టాడట. అడమ్ వాళ్ల అమ్మ రాసిన 'మై గ్రాండ్-డాగ్ వజ్ ఎ యోగా ఇన్‌స్ట్రక్టర్' పుస్తకానికి ఈ బుల్లి గురువు బొమ్మ కూడా వేశాడు. అచ్చం ఆ బొమ్మ వేషంలోనే తయారై టీవీలో యోగా చెప్పేస్తున్నాడన్నమాట.

■ మరి మనం చూడలేమా?

చక్కగా చూడొచ్చు. యూట్యూబ్‌లో ఈ కార్యక్రమానికి చెందిన వీడియోలున్నాయి. ఇంకా... త్వరలోనే యాపిల్ టీవీ, అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్, సామ్‌సంగ్ స్మార్ట్ టెలివిజన్‌ల్లో ఈ యోగా గురువు కనిపించబోతున్నాడట.



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quip = ఎగతాళి
- మాతృక = అసలు గ్రంథం

నవ్వుల జల్లులు!



బిట్టు: అక్కా! కంచంలో భోజనంతో పాటు రెండు స్పూన్లు కూడా వేశావెందుకు?


అక్క: నువ్వే కదరా రెండు స్పూన్లు నెయ్యి వెయ్యమన్నావు!

- డి. శ్రీలత, హైదరాబాద్

తల్లి: చింటూ! బొంబాయి రవ్వ తీసుకురా ఉప్మా చేసి పెడతా...

చింటు: ఇప్పుడు నేనొక్కడినే బొంబాయి వరకూ ఎలా వెళతానమ్మా!

- మా.శ్రీ. రాజు, పాల్వంచ



తెల్లకోడిపుంజు గుడ్డు ఏ రంగులో ఉంటుంది?


- ఆర్. శ్యామల, హైదరాబాద్

కవలలేరి?










సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

2			4					
		6			7			3
	7	3	8	6		4		
4	2				1		3	
3				9				7
	6		2				9	8
		4		2	5	3	1	
6			3			5		
					4			2


రాయగలరా?




ఆధారాలతో ఆంగ్ల పదాలు రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ పదం వస్తుంది

ఆధారాలు:
1. హంస 2. కోతి
3. ఎలుక 4. పాము
5. గుడ్లగూబ 6. గాడిద

దారేది?





హరికేన్, తుపాన్‌ల మధ్య తేడాలేంటి?

జవాబు: ఇవన్నీ కూడా... మెల్లగా వీచే గాలిలో ఒక్కసారిగా మార్పులు రావడం ద్వారా గాలి వేగం మోతాదు పెరిగిపోవటం వల్ల తలెత్తే భారీ ప్రకృతి వైపరిత్యాలే. ఇవి పరిసరాల్ని నాగరిక జీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అయితే హరికేన్‌లు, టైఫూన్‌ల మధ్య తేడాని సాధారణంగా గాలి వేగాన్ని బట్టి విడమరుస్తారు. గాలివేగం గంటకు వంద కిలోమీటర్లను మించితే అది హరికేన్. గాలివేగం అంతకన్నా తక్కువగా ఉన్నట్లయితే టైఫూన్లు అంటారు. సైక్లోన్లు అంటే సముద్ర ఉపరితలంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడ్డప్పుడు.... గాలి భూభాగం నుంచి సముద్రంలోకి వెళ్లి అక్కడ నీటి ఆవిరిని నింపుకుని తిరిగి తీర ప్రాంతాలకు చేరి ఉధృతమైన వర్షపాతానికి దారి తీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రాల్లో ఇలాంటి ద్రోణులు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. గాలిలో పీడనాలు మారినా లేదా సైక్లోన్ల ద్వారా పెనుగాలులు వీచినట్లయితే వాటిని తుపాన్లు అంటుంటారు. శాస్త్రీయంగా ఈ నాల్గింటి మధ్య కచ్చితమైన వ్యత్యాసం లేదు. అమెరికా, మధ్య అమెరికా ప్రజలు అన్ని రకాల గాలి దుమారాల్నీ హరికేన్‌లు, టైఫూన్లు అంటుంటారు. ఆసియాలోని మనం వీటిని తుపానులు, సైక్లోన్‌లు అంటాం.

- ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

జవాబులు: **రాయగలరా:** 1.Swan 2. Monkey 3. Rat 4. Snake 5. Owl 6. Donkey దాగిన పదం: Season **కవలలేరి:** a, c **చిలిపిప్రశ్న:** అసలు కోడి పుంజు గుడ్డే పెట్టదుగా!

సుడోకు:

2	5	1	4	3	9	7	8	6
8	4	6	1	5	7	9	2	3
9	7	3	8	6	2	4	5	1
4	2	9	7	8	1	6	3	5
3	1	8	5	9	6	2	4	7
5	6	7	2	4	3	1	9	8
7	8	4	6	2	5	3	1	9
6	9	2	3	1	8	5	7	4
1	3	5	9	7	4	8	6	2

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net



ఇదేం తీరు...

- ఇష్టానుసారంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్‌లు
- అన్నవరం దేవస్థానంలో వివాదాస్పదమవుతున్న సంఘటనలు

న్యూస్‌టుడే, అన్నవరం

దేవస్థానంలో కొన్ని సంఘటనలు సామాజిక మాధ్యమాల్లో పెడుతుండటం వివాదాస్పదమవుతుంది. ముఖ్యంగా భద్రత దృష్ట్యా ఏర్పాటు చేసిన కొంత మంది హోంగార్డులు ఈ విషయంలో వ్యవహరిస్తున్న తీరు.. అంతేకాకుండా కొంత మంది సహ ఉద్యోగులే ఇదే తరహాలో ఉద్యోగులకు సంబంధించిన కొన్ని చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో పెడుతుండటం చర్చకు దారితీసింది. ఈ పరిస్థితులపై ఇటీవల దేవస్థానం ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశమై చర్చించింది. భద్రతకు ఏర్పాటు చేసిన హోంగార్డుల వ్యవస్థ వల్ల భక్తులకు ఇబ్బందికర పరిస్థితులు వస్తున్నాయని, వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ విషయాన్ని ఛైర్మన్, ఇన్‌ఛార్జి ఈవోల దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయించారు. అంతేకాకుండా ఇదే తరహాలో కొందరు సహ ఉద్యోగులు కూడా వ్యవహరిస్తుండంపై అసంతృప్తి వ్యక్తం చేసి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానించారు. ఈ నేపథ్యంలోనే ఆయా విషయాలపై ఛైర్మన్ ఐ.వి. రోహిత్‌ను బుధవారం కలిసి ఉద్యోగుల సంఘం నాయకులంతా పరిస్థితిని వివరించారు. విషయానికొస్తే... దేవస్థానంలో ఇటీవల ఓ హోంగార్డు ఓ సూపరింటెండెంట్ స్థాయి అధికారికి సంబంధించిన చిత్రాన్ని సీసీ కెమెరా పుటేజీ నుంచి సేకరించి సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. అయితే ఈ చిత్రానికి అనుగుణంగా ఆ అధికారిని ఇన్‌ఛార్జి ఈవో అంతర్గత బదిలీ చేయడం దుమారం రేగింది. ఆ అధికారి ఆలయ సిబ్బంది నుంచి సొమ్ము తీసుకుంటున్నట్టు ఆ చిత్రం ఉందని చెబుతుండగా అసలు దీన్ని ఎలా నిర్ధారించారని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ఎవరి వద్ద నుంచి సొమ్ములు తీసుకుంటున్నారో... ఎవరిచ్చారో కూడా స్పష్టత లేకుండా కనీసం పరిశీలన కూడా చేయకుండా కేవలం ఉద్దేశపూర్వకంగా చేసిన పోస్టింగ్ ఆధారంగా ఎలా చర్య తీసుకుంటారన్నది ఉద్యోగుల వాదన. అయినా భద్రత పర్యవేక్షణలో భాగంగా సీసీ కెమెరాల్లో నమోదైంది వెనక్కి తీయడం, అధికారుల అనుమతి, వారి ఆదేశాలు లేకుండా ఈ చిత్రాన్ని సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్ చేయడం వంటి పరిస్థితులు భవిష్యత్తులో దేవస్థానానికి ఇబ్బందికర పరిస్థితులకు దారితీసే అవకాశాలు ఉన్నాయని ఉద్యోగులు అంటున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల ఓ ఉద్యోగి రిసెప్షన్ తలుపువేసి ఉందని ఓ చిత్రాన్ని తీసి ఉద్యోగుల గ్రూప్‌లో పెట్టడంతో పెద్ద దుమారమే రేగింది. అంతేకాకుండా ఇటీవల జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో ఓ ఉద్యోగి కునుకుపాట్లు పడుతుండగా ఈ చిత్రాన్ని తీసి పోస్ట్ చేయడం కూడా చర్చానీయాంశమైంది. దీనిపై ఉద్యోగుల మధ్యే వాగ్వావాదం చోటుచేసుకుంది. ఈ పరిస్థితుల్లో చోటు చేసుకుంటున్న పలు పరిణామాలు ఉద్యోగులు, పాలనా వ్యవస్థను నడిపించాల్సిన ప్రధాన వ్యక్తుల మధ్య అంతరం పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి.

భద్రతపై దృష్టి సారించకుండా...

భద్రత కోసం నియమించిన కొంత మంది హోంగార్డులు ఎన్నో ఏళ్లుగా అన్నవరంలోనే విధులు నిర్వర్తిస్తుండటం, వారికున్న పలుకుబడితో ఇక్కడే తిష్టవేసి వారికి సంబంధం లేని విషయాల్లో తలదూరుస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దేవస్థానంలో ప్రస్తుతం సుమారు 25 మంది హోంగార్డులు విధులు నిర్వర్తిసుండగా వీరిలో కొంత మంది మాత్రం వారి బాధ్యతలను మరచి వ్యవహరిస్తున్న తీరు వివాదానికి కారణమవుతుంది. కొంత మంది భద్రతను పర్యవేక్షించకుండా టోల్‌గేటు వద్ద టికెట్లు విక్రయిస్తూ కనిపిస్తున్నారు. అసలు ఈ విధుల్లో దేవస్థానం ఉద్యోగులు ఉండాల్సి ఉండగా కొంత మంది అక్కడ విధుల్లో ఉండే హోంగార్డులకు, ఇతర భద్రతా సిబ్బందికి టికెట్లు విక్రయించే బాధ్యతలు అప్పగిస్తుండటం విశేషం. అంతేకాకుండా పలు చోట్ల ట్రాఫిక్, భక్తులకు ఇతర ఇబ్బందులు లేకుండా బాధ్యతగా వ్యవహరించాల్సిన వారు సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదని దేవస్థానం ఉద్యోగులు అంటున్నారు.



సింథటిక్ కోర్టును పరిశీలిస్తున్న టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ ఏఆర్ దామోదర్, సంఘ అధ్యక్షుడు నారాయణరెడ్డి తదితరులు

1 నుంచి అఖిల భారత బ్యాడ్మింటన్ పోటీలు

- పలు రాష్ట్రాల నుంచి 2,500 మంది క్రీడాకారులు రాక
- జేఎన్టీయూకే, డీఎస్ఏలో సిద్ధమైన సింథటిక్ కోర్టు

భానుగుడి సెంటర్(కాకినాడ): ఆలిండియా సబ్‌జూనియర్ అండర్-13, 15 బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు సెప్టెంబరు 1 నుంచి 7వ తేదీ వరకు కాకినాడ జేఎన్టీయూ, జిల్లా క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ సంఘ అధ్యక్షుడు, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడు తేతలి నారాయణరెడ్డి చెప్పారు. జేఎన్టీయూకే ఇండోర్ స్టేడియం పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు బుధవారం పరిశీలించారు. జిల్లాలో ఇటువంటి జాతీయస్థాయి పోటీలు నిర్వహించటం ఇదే తొలిసారన్నారు. అండర్-13, 15 బాల, బాలికల విభాగంలో సింగిల్స్, డబుల్స్ క్రీడాంశాల్లో జరిగే ఈ పోటీలకు దేశంలో పలు రాష్ట్రాల నుంచి 2,500 మంది క్రీడాకారులు, 50 మంది సాంకేతిక నిపుణులు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో రెండు స్టేడియంలలో రూ.5 లక్షలతో సింథటిక్ మ్యాట్లను ఏర్పాటు చేశామన్నారు. మొదటి మూడు రోజులు అర్హత(క్వాలిఫైయింగ్) మ్యాచ్‌లు జరగనుండగా, తర్వాత నాలుగు రోజులు మెయిన్‌డ్రా మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. విజేతలకు రూ.5 లక్షల నగదు బహుమతిని అందజేస్తున్నట్లు నారాయణరెడ్డి తెలిపారు. ఈ మ్యాచ్‌లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులను ప్రపంచ బ్యాడ్మింటన్ షిప్ పోటీల్లో పాల్గొనే జాతీయజట్టును ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. టోర్నమెంట్ నిర్వాహక ఛైర్మన్, ఏఎస్పీ ఏఆర్ దామోదర్, జేఎన్టీయూకే క్రీడల కార్యదర్శి జి.శ్యాంకుమార్ పాల్గొన్నారు.

2 లోగా అభ్యంతరాలు తెలియజేయాలి

ఆనంద్‌నగర్(రాజమహేంద్రవరం): జిల్లాలోని వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న 50 స్టాఫ్‌నర్సు పోస్టుల భర్తీకి సంబంధించి కలెక్టరు సమక్షంలో ఎంపిక చేసిన మెరిట్ లిస్ట్‌ను eastgodavari.nic.in అనే వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రమేష్‌కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థినులు మెరిట్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే సెప్టెంబరు 2వ తేదీ సాయంత్రం 5గంటల లోగా రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలోని డీసీహెచ్‌ఎస్ కార్యాలయంలో తెలపాలని ఆయన కోరారు.



జూడో పోటీలకు ఎంపికైన విద్యార్థులు

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపిక

జగ్గంపేట, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి జూనియర్ జూడో పోటీలకు జిల్లా నుంచి 20 మంది విద్యార్థులు ఎంపికైనట్లు జూడో కోచ్ తాండ్రోతు వీరవెంకటరమణ తెలిపారు. జగ్గంపేట ఉన్నత పాఠశాలలో బుధవారం జూడో ఎంపికలు నిర్వహించగా 20 మంది రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. సుష్మిసాయిలక్ష్మి, అమృతవర్షిణి, వర్షిణిప్రియ, రాణి మౌనిక, మహిమవర్షిణి, పద్మశ్రీ, నీలిమ, బేబిసత్య, శ్వేత, వినీల, గంగ్రోతి, ప్రేమ్‌కుమార్, జేడీ ఎస్ఎస్ రెడ్డి, జగదీశ్వరరెడ్డి, గణేష్, సందీప్ కౌశిక్, అనిల్‌కుమార్‌రెడ్డి ఎంపికైనట్లు వివరించారు.

ప్రభుత్వ పరిశీలనలో ఉప ఖజానాల క్రమబద్ధీకరణ

జిల్లా ఖజానా అధికారి పి.వి.భోగారావు



రాయవరం, న్యూస్‌టుడే: పరిపాలనా పరమైన సౌలభ్యం కోసం మూడేసి మండలాలను ఒక ఉప ఖజానా కార్యాలయం పరిధికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం పరిశీలిస్తోందని జిల్లా ఖజానా అధికారి పి.వి. భోగారావు అన్నారు. బుధవారం రాయవరం ఉప ఖజానా కార్యాలయానికి వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 19 ఉప ఖజానాల్లో కొన్నింటికి సొంత భవనాలు లేకపోయినప్పటికీ ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ భవనాల్లోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాలో కార్యాలయాల క్రమబద్ధీకరణ వివరాలను ఉన్నతాధికారులకు అందజేశామన్నారు. నెల నెలా పెన్షనర్లకు రూ. 70 కోట్లు, ఉద్యోగులకు రూ. 150 కోట్లు చెల్లిస్తున్నామన్నారు. ప్రభుత్వ నిధుల వినియోగంపై ఆంక్షలు లేవని, నియంత్రణ కొనసాగుతోందని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.



దీపారాధనలో పాల్గొన్న మహిళలు



ఆధ్యాత్మిక కాంతులు

మోరంపూడిలో 10 వేల ఒత్తులతో దీపాలంకరణ

మోరంపూడి (ధవళేశ్వరం), న్యూస్‌టుడే: గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా రాజమహేంద్రవరం గ్రామీణం మోరంపూడి పోలేరమ్మ తల్లి ఆలయ వీధి సమీపంలో ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దీపాలంకరణ కార్యక్రమాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. స్థానిక మహిళలంతా దేవతామూర్తుల ప్రతిమలను రంగవల్లులతో తీర్చిదిద్దారు. వీటిలో దీపాలను వెలిగించారు. దీంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక కాంతులీనింది. వినాయకుడు, శివుడు, శివలింగం, శంఖుచక్రాలు, ఆంజనేయస్వామి, కృష్ణుడు, త్రిశూల ఆకారాల్లో రంగవల్లులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. వాటిలో 10 వేల ఒత్తులతో దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



పూనెం రమేష్‌ను హాజరుపరిచిన పోలీసులు

మిలీషియా సభ్యుడి లొంగుబాటు

చింతూరు: ఛత్తీస్‌గఢ్, ఏపీ సరిహద్దుల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని పోలీసుల పిలుపుతో శబరి ఏరియా కమిటీకి చెందిన మిలీషియా సభ్యుడు పూనెం రమేష్ లొంగిపోయినట్లు తూర్పుగోదావరి జిల్లా చింతూరు సీఐ దుర్గాప్రసాద్ బుధవారం చెప్పారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చింతూరు మండలం కలిగొండ గ్రామానికి చెందిన రమేష్ శబరి ఏరియా కమిటీలో పనిచేస్తున్నాడన్నారు. ఇటీవల గాయాలపాలైన కాక కన్నయ్య ద్వారా మావోయిస్టు కార్యకలాపాల్లో పాల్గొన్నాడన్నారు. ఇతడిపై ఆరు కేసులు ఉన్నాయన్నారు. 2016లో ఏడుగురాళ్లపల్లి నుంచి పేగ వెళ్లే రహదారిలో మందుపాతరలు అమర్చడం, ప్రధాన రహదారుల్లో కరపత్రాలు వదిలివెళ్లడం తదితర సంఘటనల్లో నిందితుడని ఆయన వివరించారు. కార్యక్రమంలో చింతూరు ఎస్సై శ్రీనివాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు స్తంభం పైనుంచి పడి కార్మికుడి మృతి



సుబ్రహ్మణ్యం మృతదేహం

వాకలపూడి (సర్పవరం జంక్షన్): విధి నిర్వహణలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తూ విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన వాకలపూడి పంచాయతీలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. విద్యుత్తు శాఖ ఏఈ మాధురి తెలిపిన వివరాల ప్రకారం... వాకలపూడి పంచాయతీ కార్యాలయం వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురైందని మంగళవారం గ్రామస్థుల నుంచి ఫిర్యాదు అందడంతో బుధవారం ఉదయం లైన్ ఇన్‌స్పెక్టర్ కాంతారావుతో కలిసి కాంట్రాక్టు కార్మికుడైన కొవ్వూరి సుబ్రహ్మణ్యస్వామి, చౌదరిలు మరమ్మతులు నిమిత్తం వెళ్లారు. సబ్‌స్టేషన్‌కు సమాచారం అందించి ఎల్‌సీ తీసుకుని సుబ్రహ్మణ్యస్వామి, చౌదరిలు ట్రాన్స్‌ఫార్మర్‌పైకి ఎక్కి మరమ్మతులు చేస్తుండగా ఒక్కసారిగా విద్యుదాఘాతం తగలడంతో ఇద్దరు పైనుంచి అకస్మాతుగా కిందకు పడిపోవడంతో సుబ్రహ్మణ్యస్వామి(36) తలకు తీవ్ర గాయమై అధిక రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మరణించారు. చౌదరికి స్వల్ప గాయాలై ప్రాణాపాయం తప్పింది. ఎల్‌సీ తీసుకున్నప్పటికీ విద్యుదాఘాతానికి గురికావడంపై విచారణ జరిపి పై అధికారులకు నివేదిక అందిస్తామన్నారు.

టీపొడి విక్రయశాలలపై అధికారుల దాడులు



టీపొడి నమూనాలను సేకరిస్తున్న అధికారి

కాకినాడ క్రైం, న్యూస్‌టుడే: కాకినాడ మెయిన్‌రోడ్డు సమీపంలోని ఓ టీ పొడి విక్రయశాలలో బుధవారం మధ్యాహ్నం ఆహార నియంత్రణ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. సహాయ ఆహార నియంత్రణాధికారి వి. నాగేశ్వరరావు, గెజిటెడ్ ఆహార నియంత్రణ ఇన్‌స్పెక్టర్ వై. పాండురంగారావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శాఖ రాష్ట్ర కమిషనర్ సుజాత శర్మ ఆదేశాల మేరకు ఓ వారం పాటు ప్రత్యేకించి కాఫీ, టీ పొడి విక్రయశాలలపై అధికారులు దాడులు నిర్వహించనున్నారు. అందులో భాగంగా బుధవారం కాకినాడలోని బాంబే టీ పొడి విక్రయ కేంద్రంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో విడి టీపొడి డబ్బాలతో పాటు లేబుల్ వేసి ఉన్న టీపొడి డబ్బాలను పరిశీలించారు. విడి టీపొడిలో పలుమార్లు దర్శనమిచ్చే టీ పొడి తయారీ యంత్రం ద్వారా కలిసే ఇనుప రజనుతో పాటు ఇతర అసాధారణ పదార్థాలేవైనా ఉన్నాయా? లేదా? అన్నది పరీక్షించవలసి ఉందని తెలిపారు. లేబుల్ వేసి అమ్ముకునేందుకు దుకాణం యజమానికి అనుమతి ఉందని, అటువంటి డబ్బాలపై అతికించిన లేబుళ్లలో నియమ నిబంధనలు అనుసరించి ఉంచవలసిన వివరాలు లేవని తెలిపారు. టీ పొడి నాణ్యతా ప్రమాణాలు, లేబుల్‌లో ఉంచవలసిన వివరాలపై పరిశీలించవలసి ఉందన్నారు. విడి టీ పొడి రెండు కిలోలు, లేబుల్ వేసి డబ్బాలో విక్రయించే టీ పొడి రెండు కిలోలు సేకరించి పరీక్షల కోసం హైదరాబాద్‌లోని నాచారంలో రాష్ట్ర ఆహార పరీక్షల కేంద్రానికి పంపుతున్నామన్నారు. నివేదిక వచ్చే వరకు లేబుల్ వేసి ఉన్న టీ పొడి డబ్బాల విక్రయానికి అనుమతులు నిలిపివేశామన్నారు. విడి టీ పొడి అమ్మకానికి అడ్డు చెప్పలేదని, నివేదికలో కల్తీ తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.



సమావేశానికి హాజరైన వివిధ జిల్లాలకు చెందిన కాపుసంఘాల నాయకులు, మహిళలు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం

కాపులకు న్యాయం జరిగే వరకు ఆందోళనలు కొనసాగాల్సిందే

ఐకాస నాయకులు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: కాపులకు రిజర్వేషన్లు కల్పించే విషయమై ఇంత తీవ్రస్థాయిలో ఉద్యమం నిర్వహించడం ద్వారా మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం సఫలీకృతులయ్యారని, ఈ దశలో ముద్రగడ ఏ పిలుపునిచ్చినా వెంటనడిచేందుకు సిద్ధంగా ఉన్నట్లు 13 జిల్లాల కాపు ఐకాస నాయకులు ప్రకటించారు. బుధవారం కిర్లంపూడిలో ముద్రగడ ఆధ్వర్యంలో 13 జిల్లాల ఐకాస నాయకులు సుదీర్ఘంగా చర్చించించారు. న్యాయవాద ఐకాస నాయకుడు ఆరేటి ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ కులం, మతం పేరుచెప్పి అధికారం చేపట్టే పరిస్థితులు ఎక్కువయ్యాయన్నారు. రాయలసీమ జిల్లాలకు చెందిన చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలకు చెందిన కాపుసంఘాల నాయకులు బస్సుయాత్రను చేపట్టి మీ దగ్గరకి రాలేకపోతున్నామని ఇబ్బంది పడుతున్న వారందరినీ కలిసి సంఘటితం చేయాలని కోరారు. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖజిల్లాలకు చెందిన కాపుసంఘాల అధ్యక్షులు తోట రాజీవ్ , తదితరులు మాట్లాడుతూ మీ అడుగు జాడల్లో నడిచేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కాపులలో చైతన్యంలేని రోజులలో కాపునాయకుడు వంగవీటి మోహన్‌రంగాను పోగొట్టుకున్నామని ఇప్పుడు ముద్రగడను కళ్లల్లో ఒత్తులు వేసుకుని చూసుకుంటామని రాజీవ్ అన్నారు. విజయవాడకు చెందిన అడపా నాగేంద్ర మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉద్యమాన్ని తీసుకెళ్లేందుకు ప్రజలను మరింత చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఉందన్నారు. పశ్చిమగోదారి జిల్లా కాపుసంఘం అధ్యక్షుడు చిన్నమిల్లి వెంకట్రాయుడు మాట్లాడుతూ ఉద్యమాన్ని చల్లారిపోనివ్వకుండా వేరువేరు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వానికి నిరసన తెలియచేస్తూ ఉండాలన్నారు. కోనసీమకు చెందిన కాపు సంఘం నాయకులు నల్లా విష్ణుమూర్తి, కలవకొలను తాతాజీ, మోహన్ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యమసెగ కోనసీమ అంతటా పాకిందని అక్కడి ప్రజలను మరింత జాగృతం చేసేందుకు ముద్రగడ కోనసీమలో పర్యటించాలని కోరాఉ. ఐకాస రాష్ట్రకోకన్వీనరు ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ ఇప్పటివరకు ఉద్యమం కోసం తెలియని గ్రామాలను గుర్తించి అక్కడ ప్రజలకు ఉద్యమ తీవ్రతను తెలియజేయాలన్నారు. అనంతరం మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ సమావేశంలో మాట్లాడిన అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని శాతియుతంగా గాంధేయ మార్గంలో ఎన్ని ఉద్యమాలు చేయడానికైనా సిద్ధంగా ఉందామని ఐకాస నాయకులకు తెలిపారు. పోలీసు కేసుల విషయంలో ఎవరైనా పోలీసులు వచ్చి సంతకాలు పెట్టమంటే పెట్టవద్దని ముద్రగడ తెలియజేశారు. గుండా వెంకటరమణ, గౌతు స్వామి, తుమ్మలపల్లి రమేష్, మలకల చంటిబాబు, గోపు అచ్యుతరామయ్య, గణేశుల రాంబాబు, నల్లా పవన్‌కుమార్, జక్కంపూడి గణేష్, అద్దేపల్లి శ్రీధర్ పాల్గొన్నారు.

వీవై దాసును పరామర్శించిన ముద్రగడ

కాకినాడ కలెక్టరేట్: పాదయాత్రలో కాలికి గాయమైన కాకినాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాపు ఐకాస రాష్ట్ర కన్వీనర్ వీవై దాసును బుధవారం మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుకున్నారు. దాసు కుటుంబ సభ్యులతో కూడా ఆయన మాట్లాడారు. ఈనెల 27న మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కిర్లంపూడిలో పాదయాత్ర ప్రారంభించారు. ఆయనతో పాటు వీవై దాసు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో దాసుకు కాలికి గాయమైంది. దీంతో ఆయనను చికిత్స నిమిత్తం కాకినాడ తీసుకువచ్చారు. దాసును పరామర్శించిన వారిలో కాపు ఐకాస నేత ఆకుల రామకృష్ణ, ఎం. మోహన్, ప్రభాకరరావు ఉన్నారు.

ఓ మిస్డ్‌కాల్ జీవితాన్ని బలిగొంది

➢ వీడిన యువతి హత్యకేసు మిస్టరీ..

➢ నిందితుల అరెస్టు.. రిమాండుకు తరలింపు



విలేకరుల ఎదుట నిందితులను ప్రవేశపెట్టిన పోలీసులు

రాజానగరం, న్యూస్‌టుడే: ఓ యువతి చరవాణి నుంచి మరో యువకుడికి వచ్చిన రాంగ్ మిస్డ్ కాల్ వారిద్దరి పరిచయానికి కారణమైంది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారి సహజీవనం వరకూ వెళ్లింది. కొంత కాలానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురై వారిద్దరి మధ్య వివాదం ప్రారంభమైంది. అది చినికిచినిక గాలివానలా మారి ఆ యువతి హత్యకు దారి తీసింది. ఇటీవల తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం గ్రామీణ మండలం కోలమూరులో యువతిని హత్య చేసి గోనె సంచిలో మూట కట్టి బావిలో పడ వేసిన సంఘటనకు సంబంధించి మిస్టరీ వీడింది. నిందితులను బుధవారం పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండు విధించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ రాజకుమారి బుధవారం రాజానగరం పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరించారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం హత్యకు గురైన యువతి తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం మండలం ఆకూరు గ్రామానికి చెందిన పళ్లాల పద్మ(29)గా గుర్తించారు. ఈ హత్యకు సంబంధించి ఈనాడులో ప్రచురితమైన కథనాలను చూసి ఆమె బంధువులు రాజమహేంద్రవరం జిల్లా ప్రభుత్వాసుపత్రికి వచ్చి మృతదేహాన్ని గుర్తించడంతో మిస్టరీ వీడిందన్నారు.



పద్మ (పాతచిత్రం)



విక్రమాదిత్య (పాతచిత్రం)

పెళ్లి చేసుకొమ్మంటే చంపేశాడు

అవివాహిత అయిన పద్మ తన కుటుంబాన్ని వదలి రాజమహేంద్రవరం, కాకినాడ ప్రాంతాలలో చిన్న ఉద్యోగాలు చేస్తూ కాలం వెళ్లదీసేది. ఈ క్రమంలో రాజస్థాన్ నుంచి నాలుగేళ్ల క్రితం వచ్చి కోలమూరులో నివాసం ఉంటున్న విక్రమాదిత్యతో ఏడాదిన్నర క్రితం చరవాణిలో వచ్చిన మిస్డ్ కాల్ వల్ల పరిచయం ఏర్పడి సహజీవనం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తనను పెళ్లి చేసుకోవలసిందిగా ఇటీవల విక్రమాదిత్యపై యువతి ఒత్తిడి పెంచింది. అయితే విక్రమాదిత్య దాట వేస్తూ వస్తుండడంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. దీనికి తోడు ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇవి క్రమంగా పెరుగుతూ గొడవలు తీవ్ర స్థాయికి వెళ్లాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 16వ తేదీన పద్మను విక్రమాదిత్య తీవ్రంగా కొట్టాడు. దాంతో ఆమె స్పృహ తప్పి పడిపోయింది. ఇదే అదనుగా విక్రమాదిత్య ఆమె మెడకు చున్నీ బిగించి ఊపిరాడకుండా చేసి హత్య చేశాడు. మృతదేహాన్ని గోనె సంచిలో కుక్కి మూట కట్టాడు. అనంతరం తను తండ్రిగా భావించే చుండ్రు సత్యనారయణ సహకారంతో ద్విచక్రవాహనంపై ఆ మూటను అదే గ్రామంలోని బొమ్మన కాలనీలో గల పోతురాజు బావిలో పడవేశారు. మృతదేహం పైకి తేలకుండా ఉండేందుకు రెండు సిమ్మెంటు ఇటుకలు కట్టారు. వారం రోజులకు శరీరం ఉబ్బిపోయి బావిలో నుంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు వీఆర్వో నిర్వలకుమారి సహకారంతో పోలీసులకు సమాచారం అందించారు. రాజమహేంద్రవరం తూర్పు మండల డీఎస్పీ కె. రమేష్‌బాబు ఆధ్వర్యంలో రాజానగరం ఇన్‌స్పెక్టర్ కె. వరప్రసాద్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని బావి నుంచి మృతదేహాన్ని బయటకు తీయించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారన్నారు.

సిద్ధాంతిగా వచ్చి స్థిరపడ్డాడు

రాజస్థాన్ నుంచి వచ్చిన విక్రమాదిత్య స్థానికుడైన చుండ్రు సత్యనారాయణకు తనను తాను జ్యోతిష్య సిద్ధాంతిగా పరిచయం చేసుకున్నాడు. క్రమంగా వారితో స్నేహం పెంచుకుని వారి కుటుంబ సభ్యులతో కలసిఉంటున్నాడు. చుండ్రు సత్యనారాయణకు ఇద్దరూ ఆడపిల్లలే కావడంతో విక్రమాదిత్య మాటలు నమ్మి అతనిని చేరదీసి సొంత కుమారుడిలా చూసుకుంటున్నాడన్నారు. ఆఖరుకు విక్రమాదిత్య తాను చుండ్రు సత్యనారాయణ కుమారుడిగా ఆధార్ కార్డు కూడా పుట్టించుకున్నాడు. ఈ హత్య నేపథ్యంలో విక్రమాదిత్య స్వస్థలానికి పోలీసులను పంపించి అతని చరిత్రను తెలుసుకోనున్నామని ఎస్పీ రాజకుమారి తెలిపారు. తద్వారా మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్‌కు రివార్డు

కేసులో ఎటువంటి ఆధారాలు లేనప్పటికీ పత్రికల సహకారంతో అతి తక్కువ సమయంలో హత్య కేసు మిస్టరీని ఛేదించి, నిందితులను అరెస్టు చేసిన రాజానగరం ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్‌ను, ఇతర సిబ్బందిని రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ రాజకుమారి అభినందించారు. త్వరలో నిర్వహించనున్న క్రైం సమావేశంలో ఈ మేరకు ప్రకటన చేయనున్నట్లు ఆమె తెలిపారు.

ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

5 గంటల వ్యవధిలో ఫలితాలు వెల్లడి **14 టేబుళ్లపై లెక్కింపునకు ఏర్పాట్లు**

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం చేశారు. కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు చేశారు. ఇక్కడే ఈవీఎంలను కూడా స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఎన్నికల పరిశీలకులు కేవీ రమణ, సహాయ ఎన్నికల అథారిటీ, కాకినాడ మున్సిపల్ కమిషనర్ అలీం బాషా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మొత్తం 48 డివిజన్లకు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల ఫలితాలు అయిదు గంటల వ్యవధిలో వెల్లడి కానున్నాయి. బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటలోపు ఫలితాలు పూర్తిస్థాయి వెల్లడి అవుతాయని అధికారులు చెబుతున్నారు. బుధవారం రంగరాయ వైద్య కళాశాలలో రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఓట్ల లెక్కింపు పటిష్ఠంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచనలిచ్చారు. ఇప్పటికే భద్రతా దళాలు రంగరాయ వైద్య కళాశాలలో స్ట్రాంగ్‌రూమ్ వద్ద పహారా కాస్తున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి అభ్యర్థులు, వారి కౌంటింగ్ ఏజెంట్లను అనుమతిస్తారు. ఎన్నికల నిబంధనలకు లోబడి కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అయిదు గంటల వ్యవధిలో మొత్తం 48 డివిజన్ల ఎన్నికల ఫలితాలు వెల్లడించనున్నారు.




రంగరాయ వైద్య కళాశాలలో కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

ఓట్ల లెక్కింపునకు 14 టేబుల్స్ ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో టేబుల్ వద్ద ఒక్కో రిటర్నింగ్ అధికారి ఏర్పాటు చేయనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి 17 మంది రిటర్నింగ్ అధికారులను నియమించారు. వీరిలో ఒక్కొక్కరికి మూడు, రెండు డివిజన్ల చొప్పున అప్పగించారు. ఓట్ల లెక్కింపు వీరి ఆధ్వర్యంలో జరగనుంది. శుక్రవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన 14 టేబుళ్ల వద్ద 14 మంది రిటర్నింగ్ అధికారులు ఉంటారు. ఒక్కో రిటర్నింగ్ అధికారి తన పరిధిలోని మొదటి డివిజన్‌కు సంబంధించిన ఓట్ల లెక్కింపు చేపడతారు. అభ్యర్థులు, కౌటింగ్ ఏజెంట్ల సమక్షంలో ఈ ప్రక్రియ నిర్వహిస్తారు. అంటే తొలుత 14 మంది రిటర్నింగ్ అధికారులు 14 డివిజన్లకు సంబంధించిన ఓట్లను లెక్కిస్తారు. వెనువెంటనే ఆ 14 డివిజన్ల ఫలితాలు ప్రకటిస్తారు. తరువాత అదే 14 మంది రిటర్నింగ్ అధికారులు తమ పరిధిలోని మరో 14 డివిజన్లకు సంబంధించిన ఓట్లను లెక్కించి, ఫలితాలు వెల్లడిస్తారు. మళ్లీ ఆ 14 మంది రిటర్నింగ్ అధికారులు మరో 14 డివిజన్లకు సంబంధించిన ఓట్లను లెక్కించి, ఫలితాలు వెల్లడిస్తారు. ఇలా 14 మంది రిటర్నింగ్ అధికారులు 42 డివిజన్ల ఓట్ల లెక్కింపు పూర్తిచేస్తారు. ఇంకా 6 డివిజన్లు మిగులుతాయి. మిగతా ముగ్గురు రిటర్నింగ్ అధికారులు వారి పరిధిలోని ఆరు డివిజన్ల ఓట్ల లెక్కింపు పూర్తి చేసి, ఫలితాలు ప్రకటిస్తారు. దీని ప్రకారం తొలి గంటలోనే 14 డివిజన్ల ఫలితాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రతీ డివిజన్ ఓట్ల లెక్కింపు పూర్తికాగానే ఆ డివిజన్ అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లను కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు పంపుతారు. తరువాత మిగతా డివిజన్ల అభ్యర్థులు, ఏజెంట్లను లోపలికి అనుమతిస్తారు. ఇలా 48 డివిజన్ల ఓట్ల లెక్కింపు ప్రకియను నిర్వహించనున్నారు.

కాయ్ రాజా కాయ్...

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై పందేలు



కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ఎన్నికల్లో విజయావకాశాలపై పందేలు మొదలయ్యాయి. ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపోటములపై డివిజన్ల వారీగా పందేలు ఎక్కువగా జరుగుతున్నాయి. మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందా అనే దానిపై పందేలకు పెద్దగా మొగ్గుచూపడం లేదు. నంద్యాల్లో తెదేపా విజయం సాధించడం, కాకినాడ ఎన్నికల్లో కూడా ఆ పార్టీ కూటమి విజయం సాధిస్తుందనే ధీమా ఆ పార్టీల కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు. మొత్తం 48 డివిజన్లకు ఎన్నికలు జరిగాయి. వీటిలో 25 స్థానాలు ఏ పార్టీకి వస్తే వారు మేయర్ పీఠాన్ని చేజిక్కించుకునే అవకాశం ఉంది. తెదేపాకు మూడు ఎక్స్‌అఫీషియో ఓట్లు ఉన్నాయి. కాకినాడ నగర, గ్రామీణ ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, పిల్లి అనంతలక్ష్మి, ఎమ్మెల్సీ రవికిరణ్‌వర్మకు కాకినాడ నగరపాలక సంస్థ మేయర్ ఎన్నికల్లో ఓట్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెదేపా-భాజపా కూటమికి 22 స్థానాలు దక్కినా మేయర్ పీఠాన్ని దక్కించుకుంటుంది. దీంతో మేయర్ పీఠానికి సంబంధించి పందేలు పెద్దగా జరగడం లేదు. ఎక్కువ శాతం డివిజన్లలో అభ్యర్థుల విజయావకాశాలపైనే పందాలు జరుగుతున్నాయి.

పక్క జిల్లాలోనూ బెట్టింగ్‌లు

ఒక్క కాకినాడ నగరంలోనే కాదు, జిల్లాలో చాలా ప్రాంతాలకు ఈ ఎన్నికల సెగ తాకింది. ఆయా ప్రాంతాల్లో కూడా కాకినాడ ఎన్నికల విజయాలపై పందేలు జరుగుతున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా బెట్టింగ్ గ్యాంగ్‌లు కూడా కాకినాడ విజయంపై కన్నేశాయి. కాకినాడలో ఉన్న బంధువులను అక్కడి పందెం రాయుళ్లు ఆయా తీస్తున్నారు. ఏ పార్టీకి విజయావకాశాలు ఉన్నాయి.. ఏ పార్టీకి ఎన్ని స్థానాలు వస్తాయి అనే దానిపై సమాచారం సేకరిస్తున్నారు. నంద్యాల తరువాత ఇప్పుడు కాకినాడలో ఎన్నికలు జరుగుతున్నాయి. దీంతో బెట్టింగ్ రాయుళ్ల కన్ను కాకినాడపై పడింది. కాకినాడలోని జగన్నాథపురంలో ఒక డివిజన్‌పై ఎక్కువగా పందేలు జరుగుతున్నాయి. ఆర్టీసీ కాంప్లెక్స్‌కు సమీపంలో ఉన్న కొన్ని డివిజన్లపై కూడా పందేలు ఊపందుకున్నాయి. మెయిన్‌రోడ్డులోని ఒక డివిజన్‌లో అయితే ప్రధాన పార్టీ అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొంది.

ఉప్పుటేరులో దూకి వివాహిత గల్లంతు

కాకినాడ క్రైం, న్యూస్‌టుడే: భర్త మరో మహిళతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడని మనస్థాపానికి గురైన ఓ వివాహిత కాకినాడ జగన్నాథపురం పాత వంతెన నుంచి ఉప్పుటేరులో దూకి గల్లంతైంది. ఒకటో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... కాకినాడ ఏటిమొగ కొండబాబు కాలనీకి చెందిన బలగం నీలరాణి(22) ప్రసాద్‌ను నాలుగేళ్ల క్రితం వివాహం చేసుకుంది. వీరిది ప్రేమ వివాహం. ఈ దంపతులకు మూడేళ్ల కుమారుడున్నాడు. భర్త ప్రసాద్ గత కొద్ది కాలంగా మరో మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఇదే విషయంపై తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ ఘర్షణ పెద్దల వరకూ వెళ్లింది. అయినా ప్రసాద్ నడవడికలో ఎటువంటి మార్పూ రాలేదు. భర్త వ్యవహారంతో తీవ్ర మనోవేదనకు గురైన నీలరాణి తన మూడేళ్ల కుమారుడితో కలిసి బుధవారం మధ్యాహ్నం జగన్నాథపురం పాత వంతెన వద్దకు చేరుకుంది. కుమారుడ్ని వంతెనపై వదిలి తాను మాత్రం ఉప్పుటేరులోకి దూకింది. సాయంత్రం వరకు ఆమె జాడ తెలియరాలేదు. బోట్ల సాయంతో పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. మహిళ అదృశ్యంగా ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ అప్పన్న కేసు దర్యాప్తు చేస్తున్నారు.



నీలరాణి (దాచిన చిత్రం)

అక్రమాస్తుల కేసులో అధికారికి అరదండాలు

ఈనాడు, హైదరాబాద్: అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన అక్రమాస్తుల కేసులో ఓ అధికారికి జైలుశిక్ష విధిస్తూ న్యాయస్థానం మంగళవారం తీర్పు ఇచ్చింది. అక్రమంగా పోగేసిన సొమ్మును న్యాయస్థానంలో డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఇందుకోసం స్థిరాస్తుల్ని అమ్మేందుకు ప్రభుత్వానికి వెసులుబాటు కల్పించింది. అనిశా విభాగం హైదరాబాద్ సిటీ రేంజ్-1 డీఎస్పీ జె. అశోక్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అనంతపురం బాయిలర్స్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ బి. యోగేశ్వరరావుకు అక్రమాస్తుల కేసులో ఏడాది కఠిన కారాగార శిక్షతోపాటు రూ. పది వేల జరిమానా విధిస్తూ హైదరాబాద్ ఏసీబీ కేసుల న్యాయస్థానం ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి కె. శైలజ మంగళవారం తీర్పు వెలువరించారు. జరిమానా కట్టకుంటే మరో రెండు నెలల సాధారణ శిక్ష ఉంటుందని స్పష్టం చేశారు. తన పదవీకాలంలో యోగేశ్వరరావు అక్రమాస్తుల్ని కూడగట్టినట్లు 2002 మార్చి 19న నమోదైన కేసులో విచారణ జరిపిన న్యాయస్థానం ఈమేరకు తీర్పు ఇచ్చారు. తూర్పుగోదావరి జిల్లా అయినవిల్లి మండలం సానపల్లి లంకకు చెందిన చెందిన 1973-80 మధ్య కాలంలో రామచంద్రాపురం బీహెచ్‌ఈఎల్‌లో ఇంజినీర్‌గా పనిచేశాడు. అనంతరం ఫ్యాక్టరీస్ విభాగంలో బాయిలర్స్ ఇన్‌స్పెక్టర్‌గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సర్వీసులో చేరాడు. 1992లో డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొంది 1998 వరకు వరంగల్‌లో, తర్వాత ఏడాదిపాటు హైదరాబాద్‌లో పనిచేశారు. ఆయన అనంతపురంలో పనిచేస్తున్న కాలంలో అక్రమాస్తుల వ్యవహారంలో అనిశా కేసు నమోదు చేసింది. హైదరాబాద్ కేపీహెచ్‌బీలో రెండు భవనాలు, అమీర్‌పేట, అనంతపురం జిల్లా పుట్టపర్తిలో రెండ్లు ఫ్లాట్లు, కేపీహెచ్‌బీ, పటాన్‌చెరు అమీన్‌పూర్‌లలో మరో రెండు ఇళ్లు, అమీన్‌పూర్‌లో ఇంటిస్థలం, తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరంలో వ్యవసాయ స్థలాలు అక్రమంగా సంపాదించినట్లు గుర్తించారు. అతడితోపాటు కుటుంబసభ్యుల పేర్లపై ఉన్న బ్యాంకు ఖాతాల్లో అక్రమంగా నగదు జమ చేసినట్లు తేల్చారు. ఈమేరకు రూ. 46,48,268 అక్రమాస్తులున్నట్లు 2006లో అభియోగపత్రం దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం మంగళవారం తీర్పు వెలువరించింది. ఆస్తుల్ని అమ్మి సొమ్ము సమకూర్చేందుకు ప్రభుత్వానికి వెసులుబాటు కల్పించింది.

ఓటు గల్లంతైందని ఆత్మహత్యాయత్నం



జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న నానాజీ

కాకినాడ క్రైం, న్యూస్‌టుడే: జాబితాలో ఓటు గల్లంతైందని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ సంజయ్‌నగర్‌కు చెందిన సకల నానాజీ(29) లారీ డ్రైవర్ శ్రీనివాస్ వద్ద క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. ఇతడికి దీపికతో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. మంగళవారం కాకినాడ నగర పాలక ఎన్నికల నేపథ్యంలో గుర్తింపు కార్డు పట్టుకొని ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్లాడు. ఓటర్ల జాబితాలో పేరు లేకపోయేసరికి ఓటు గల్లతైందని గమనించాడు. తన ఓటు ఉనికి కోసం అక్కడవారిని ప్రాధేయపడ్డాడు. వారూ వెదికి ఓటు గల్లంతైందని చెప్పారు. పోలింగ్ ముగిసేవరకూ వేచిచూసినా ఫలితం లేకపోయింది. చేసేదిలేక ముభావంగా ఇంటికి తిరుగు ముఖం పట్టాడు. ఓటు గల్లంతవడంతో మనస్థాపానికి గురయ్యాడు. బుధవారం తెల్లవారుజామున ఇంట్లో ఉన్న వివిధ మాత్రలు ఎక్కువ మొత్తంలో ఒక్కసారిగా మింగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన భార్య డ్రైవర్ శ్రీనివాస్‌కు చరవాణిలో సమాచారం అందించింది. అతడు బాధితుడ్ని జీజీహెచ్‌కు తరలించాడు. బాధితుడి ఆరోగ్య స్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఘటనపై కాకినాడ పోర్టు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది.

నదుల పరిరక్షణ సామాజిక బాధ్యత

ఒక మిస్డ్‌కాల్‌తో మద్దతు తెలపాలని పిలుపు

ఆనంద్‌నగర్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: నదులు మానవాళికి జీవనరేఖలని అటువంటి వాటిని పరిరక్షించుకోవడం సామాజిక బాధ్యతని ఇందుకు మద్దతుగా నిలిచేందుకు 8000980009 నంబరుకు మిస్డ్‌కాల్ ఇవ్వాలని పరిశ్రమల శాఖ ఉప ముఖ్య తనిఖీ అధికారి ఎం. శివకుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. సెప్టెంబరు 1వ తేదీన దేశ వ్యాప్తంగా నిర్వహించే నదీ అభియాన్ ర్యాలీని విజయవంతం చేయాలంటూ రాజమహేంద్రవరం ఇంటర్నేషనల్ ఏపీ పేపరుమిల్లులో సన్నాహక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఇందులో ఓఎన్జీసీ, ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తోపాటు వివిధ పరిశ్రమలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన శివకుమార్‌రెడ్డి ప్రసంగిస్తూ నదుల పరిరక్షణ ఆవశ్యకత వివరించారు. భావితరాలకు ఆస్తులు కన్నా ముందుగా స్వచ్ఛమైన ప్రకృతి వనరులు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. నదీ అభియాన్‌లో పాల్గొని నదుల పరిరక్షణకు మనవంతు ప్రచారం చేసి దేశ నదీ వనరులు కాపాడుకుందామని పిలుపునిచ్చారు. నదులను సంరక్షిద్దామంటూ సద్గురు జగ్గీవాసుదేవ్ కన్యాకుమారి నుంచి దిల్లీ వరకూ చేపట్టిన యాత్ర సెప్టెంబరు 3 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకూ సాగి దేశవ్యాప్తంగా 20 ముఖ్య నగరాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా వచ్చేనెల 13వ తేదీన అమరావతి రానున్న ఆయనకు ఘన స్వాగతం పలుకుదామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆర్టీసీ డీఎం పెద్దిరాజు మాట్లాడుతూ నదీ తీరాల వెంబడే మానవ నాగరికత అభివృద్ధి చెందిందన్నారు.



నదులను రక్షించండి అంటూ ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తున్న పారిశ్రామిక వేత్తలు

1న అవగాహన ర్యాలీ

సెప్టెంబరు 1వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించే నదీ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరం ఇస్కాన్ ఆలయం వద్ద నుంచి పుష్కరఘాట్ వరకూ నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని, నదీజలాల పరిరక్షణ బాధ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఆ రోజు ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే ఈ ర్యాలీలో అన్ని వర్గాలు ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బూర్లగడ్డ వెంకట సుబ్బారాయుడు, కార్యదర్శి కాలెపు రామచంద్రరావు, ఐపీఏపీపీఎం మేనేజరు సూరారెడ్డి, కడియం మేనేజరు నటరాజన్‌షణ్ముగం, శ్రీనివాస కటాడి, మల్లాది శ్రీనివాసు, ఓఎన్జీసీ అసెట్ మేనేజరు పి. కె. పాండే, ఎస్. కె. శర్మ తదితరులు పాల్గొన్నారు.

Junior Inter
STUDY PLAN
Zoology

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

ప్రతిభ

Tips to tap good score...

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for some SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II


- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.

V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium*.
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate much on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica, Plasmodium, Ascaris* and *Wuchereria*.
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. *Periplaneta americana* (Cockroach)

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

Send your feedback to
pratibhadesk@eenadu.net

For Tenth, Intermediate Study material please visit...
www.eenadupratibha.net

ప్రతిభ

భారతదేశంలోని ఆర్థిక సంస్కరణలను మూడు ప్రతిపాదనలకు సంబంధించిన అంశంగా పరిగణించాలి. అవి: ప్రయివేటీకరణ, సరళీకృత విధానాల అమలు, ప్రపంచీకరణ. ప్రయివేటీకరణ - ప్రభుత్వరంగ సంస్థలు, విధులను ప్రయివేటు రంగపరం చేయడాన్ని తెలుపుతుంది. సరళీకృత విధానాలు - ప్రభుత్వ ఆంక్షలు, నియంత్రణలను సడలించి పారిశ్రామిక, ద్రవ్య, విత్త, విదేశీ విధానం, విదేశీ పెట్టుబడుల్లో ఉదార వైఖరిని పాటించడాన్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ - మూలధనం, సాంకేతిక విజ్ఞానం, వస్తుసేవలు, శ్రామిక గమనశీలతపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛా విధానం ద్వారా 'విశ్వ గ్రామానికి' మార్గం సుగమం చేయడాన్ని సూచిస్తుంది.

ప్రపంచీకరణ అంటే ఏమిటి...?

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ



రచయిత
సీహెచ్. వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు

సంస్కరణలకు పూర్వం భారతదేశంలో వృద్ధిరేటు అల్పంగా, అసంతృప్తికరంగా ఉండేది. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థల అసమర్థత, ప్రయివేటు రంగంపై నియంత్రణలు, విదేశీ మూలధనం, విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 1991 ప్రారంభంలో భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 దశకంలో భారత ప్రభుత్వం అమలు చేసిన సురక్షితంకాని స్థూల ఆర్థిక విధానాలే ఆర్థిక అసమతౌల్యానికి దారితీశాయి. 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 5.1 శాతంగా ఉన్న కోశలోటు 1990-91 నాటికి 7.8 శాతానికి చేరుకుంది. ఈ లోటు సర్దుబాటు కోసం ప్రభుత్వం దేశీయ రుణ సమీకరణ చేసింది. 1980-81 లో ఈ రుణం స్థూల దేశీయోత్పత్తిలో 30 శాతం కాగా, 1990-91 నాటికి 50 శాతానికి చేరింది. ఇంతేకాకుండా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు కరెంట్ ఖాతా లోటు 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 1.39 శాతం లేదా 2 బిలియన్ డాలర్లు కాగా, 1990-91 నాటికి 3.9 శాతం లేదా 9.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ విపత్కర పరిణామాల కారణంగా భారత ప్రభుత్వ విదేశీ రుణం 1980-81 లో జీడీపీలో 12 శాతం ఉండగా, 1990-91 నాటికి 23 శాతానికి చేరింది. విదేశీ మారక నిధులు కేవలం ఒక వారానికి సరిపడే దిగుమతుల స్థాయికి పడిపోయాయి. ద్రవ్యోల్బణం 1980-81 లో 6.7 శాతం నమోదు కాగా 1990-91 నాటికి 10 శాతానికి చేరుకుంది. దీనికి తోడు 1990 ఆఖరి దశకంలో ఏర్పడిన గల్ఫ్ సంక్షోభం పెట్రోలు ధరల పెరుగుదలకు కారణమై ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్ర స్థాయికి చేర్చింది.

ఆర్థిక సంక్షోభాన్ని నివారించి అంతర్గత, బహిర్గత నమ్మకపు స్థాయిని నిలబెట్టుకోవడానికి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చొరవతో 1991 లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. అందుకే వీటిని 'రావు-మన్మోహన్ నమూనా' అని కూడా పిలుస్తారు. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ స్థాయిలో విధానపరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రపంచస్థాయిలో దేశం శీఘ్రతర ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ (LPG) విధానాన్ని అమలు చేసింది.

ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

ఎ) కోశ లోటును, రెవెన్యూ లోటును తగ్గించడం.
బి) ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రయివేటు రంగానికి అప్పగించడం.
సి) పారిశ్రామిక లైసెన్సులు ఎత్తివేయడం.
డి) విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, విదేశీ వ్యాపారంలో సుంకాలు, కోటాలు ఎత్తివేయడం.
ఇ) ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.
ఎఫ్) సంపూర్ణ ఉద్యోగితను సాధించడానికి ఉపాధిని విస్తరించడం.
జి) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం.
హెచ్) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాను తగ్గించడం.
ఐ) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం.

సంస్కరణల్లోని ముఖ్యాంశాలు

1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, విదేశీ మూలధనంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించినప్పటికీ, పూర్తిస్థాయి సంస్కరణలు మాత్రం 1991 లోనే జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు విధాలుగా చెప్పవచ్చు. 1) స్వల్పకాలానికి సంబంధించిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు, 2) దీర్ఘకాలానికి సంబంధించిన నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు.

స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించిన ఈ చర్యలనే డిమాండ్ నిర్వహణ చర్యలు అంటారు. దీనిలో భాగంగా ద్రవ్య సప్లయ్‌ని తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, కోశ సర్దుబాటు చర్యల్లో భాగంగా రాబడిని పెంచి, వ్యయాలను తగ్గించడం, విదేశీ చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు మూల్యహీనీకరణ లాంటి చర్యలను సూచించారు.

వీటిలో ప్రధానంగా పన్ను రాబడిని పెంచేందుకు 1991, 1998 లలో రాజా చెల్లయ్య కమిటీని, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000 లో గీతాకృష్ణన్ కమిషన్‌ను నియమించారు. ఇవేకాకుండా పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్లు మొదలైన వాటిపై యూజర్ చార్జీలు విధించారు. కోశలోటును తగ్గించేందుకు భారత ప్రభుత్వం 2003 లో 'కోశ సంస్కరణల బడ్జెటరీ నిర్వహణ చట్టాన్ని' (FRBM) ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాలు రెవెన్యూ లోటును 2008–09 నాటికి 0 శాతానికి, కోశలోటును 3 శాతానికి తగ్గించగలగాలి. ఈవిధంగా తగ్గించిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు 1991 జులై 1, 3 తేదీల్లో రెండు సార్లు మూల్యహీనీకరణ (18% నుంచి 19% మేరకు) చేశారు.

నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు

ఇవి దీర్ఘ కాలానికి చెందినవి. సప్లయ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వం సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ అనే మూడు విధానాలను ప్రవేశ పెట్టడానికి కృషిచేసింది.

సరళీకరణ (Liberalisation)

ప్రభుత్వం నియంత్రిత, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించడాన్ని 'సరళీకరణ' అంటారు. అంటే ప్రభుత్వ జోక్యం తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛను కల్పించడం. లైసెన్సులు, పెట్టుబడి లాంటి విషయాల్లో సరళీకరణ వైపు మొగ్గుచూపారు. సంస్కరణలకు పూర్వం ఏ పరిశ్రమ స్థాపించాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సి వచ్చేది. కానీ, 1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా, సరళీకరణ విధానం ద్వారా 18 రకాల పరిశ్రమలు మినహా మిగతా వాటికి లైసెన్సులు ఎత్తివేశారు. ప్రస్తుతం వీటి సంఖ్యను ఆల్కహాలు, సిగరెట్లు, ప్రమాదకర రసాయనాలు, రక్షణ పరికరాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాలాంటి 5 పరిశ్రమలకు పరిమితం చేశారు.

విదేశీ పెట్టుబడులపై పరిమితిని సవరించారు. 49 శాతం అనే పరిమితిని ఎత్తివేశారు. చాలా పరిశ్రమల్లో 74 శాతం వరకు, కొన్ని గుర్తించిన పరిశ్రమల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు. గనులు, పోర్టులు, టూరిజం, తేయాకు, కాఫీ, రబ్బరు లాంటి తోట పంటలు, కొరియర్ సేవలు లాంటి వాటిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి సరళీకరణలో భాగంగా దీన్ని సవరించారు. మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితం చేసి, ఇతర పరిశ్రమల్లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించారు. పారిశ్రామిక తీర్మానాల్లో పరిశ్రమలను అత్యంత ప్రభావితం చేసిన వాటిలో 1991, జులై 24 న ప్రవేశపెట్టిన తీర్మానం ప్రధానమైంది. ప్రపంచీకరణ భావాలు దీనిపై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళతరం చేశారు. 1991 నుంచి విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని (FERA) సడలిస్తూ, విదేశాల్లో భారతీయులు జరిపే లావాదేవీల విషయంలో స్వేచ్ఛను పెంచారు. చివరకు FERA ను 1999 లో విదేశీ మారక నిర్వహణ చట్టం (FEMA) గా మార్చారు. FEMA ను 2000 జూన్ 1 నుంచి అమల్లోకి తెచ్చారు.

ప్రయివేటీకరణ (Privatisation)

గత రెండున్నర దశాబ్దాలుగా ఎంతో ప్రాచుర్యం పొందిన పదం ప్రయివేటీకరణ. దీనికి అర్థం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి, మార్కెట్ వ్యవస్థను పటిష్ఠం చేయడం. పబ్లిక్ సంస్థల యాజమాన్యం, నిర్వహణ భారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయివేటీకరణ ప్రక్రియను 1969 లో ఆచార్య పీటర్ డ్రక్కర్ తన 'The Age of Discontinuity' లో ప్రస్తావించారు. 1980 లో మార్గరెట్ థాచర్ ఇంగ్లండ్‌లో పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ చేపట్టడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.

1980 లలో మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రయివేటీకరణ ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితాలివ్వలేదు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రయివేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది. పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, ఆస్తులు ప్రయివేటుపరం చేయడం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.

ప్రయివేటీకరణ ప్రక్రియను మన దేశంలో Disinvestment, ఇంగ్లండ్‌లో Denationalisation, ఆస్ట్రేలియాలో Prioritisations, బొలీవియాలో Industrial transition, బ్రెజిల్‌లో Destatisations, న్యూజిలాండ్‌లో Assets Sales Programme అనే భావనల ద్వారా అమలుచేస్తున్నారు.

1991 లో ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వానికి కేటాయించిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పగించారు. తద్వారా ప్రభుత్వ రంగానికి కేటాయించిన పరిశ్రమలను 8 కి తగ్గించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల సంఖ్యను 2 కి తగ్గించారు. అణుశక్తి, రైల్వే రవాణా మినహా మిగతా అన్ని పరిశ్రమలను ప్రయివేటు రంగంలో స్థాపించుకోవచ్చు.

ప్రయివేటీకరణలో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థల్లోని పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రభుత్వానికి ఉన్న వాటాలను ప్రజలకు, సంస్థలకు, మ్యూచువల్ ఫండ్స్‌కు అమ్మివేయడాన్ని 'పెట్టుబడుల ఉపసంహరణ' (Disinvestment) అంటారు. వ్యూహాత్మకంకాని ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక రంగం వైపు మళ్లించడం, మితిమీరుతున్న ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించే లక్ష్యంతో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులను 75 శాతం సాంఘిక సేవలపై, మిగిలిన 25 శాతం లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రభుత్వం అనుసరించే సరైన పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాన్ని సూచించమని ప్రొఫెసర్ రంగరాజన్ అధ్యక్షతన 1992 లో కమిటీని నియమించారు. అదేవిధంగా దీర్ఘకాలంలో ఉత్తమమైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని సూచించేందుకు జి.వి.రామకృష్ణ అధ్యక్షతన 1996 లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను నియమించారు. తర్వాత దీన్ని పునర్ వ్యవస్థీకరించి ఆర్.హెచ్.పాటిల్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించారు. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం 2000 లో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రపంచీకరణ (Globalisation)

వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రపంచీకరణగా వ్యవహరిస్తారు. ప్రపంచీకరణ నాలుగు అంశాల పరిధిలో జరుగుతుంది.

ఎ) వాణిజ్య అవరోధాలు తగ్గించి, వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఉన్న ఇబ్బందులను తొలగించడం.
బి) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం.
సి) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించడం.
డి) శ్రామిక గమనశీలతను పెంచడానికి అనుకూలంగా ప్రోత్సహించడం.

ఆచార్య జగదీశ్ భగవతి 'దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసి వ్యాపారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాల మూలధనం, మానవ వనరులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాన్ని కొనసాగించడాన్ని స్వేచ్ఛా ఆర్థిక ప్రపంచీకరణ'గా నిర్వచించారు. 'దేశాల రాజకీయ సరిహద్దులను దాటి ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడమే ప్రపంచీకరణ' అని దీపక్ నాయర్ నిర్వచించారు.

ప్రపంచీకరణ లక్షణాలు

ఎ) అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాల్లో వేగవంతమైన వృద్ధి.
బి) వ్యాపార రంగంలో వృద్ధి వేగం సాధించడం, ప్రత్యేకించి బహుళజాతి సంస్థల వ్యాపార వృద్ధి.
సి) బహుళ జాతి సంస్థల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పెరుగుదల.
డి) గ్లోబల్ మార్కెట్ల ఆవిర్భావం.
ఇ) రవాణా, కమ్యూనికేషన్ రంగాల శీఘ్రతర వృద్ధి వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం.

ప్రపంచీకరణ దిశగా చర్యలు

భారతదేశం ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టింది. i) రూపాయి బహిర్గత విలువ సవరణ, రూపాయి పరివర్తనం.
ii) దిగుమతుల సరళీకరణ.
iii) వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.

విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ జోక్యం లేకుండా డిమాండ్, సప్లయ్ శక్తుల ద్వారా ద్రవ్యం విలువను నిర్ణయించడాన్ని ప్రపంచీకరణ ప్రక్రియలో అతి ముఖ్యమైన చర్యగా పరిగణిస్తున్నారు. 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత రూపాయిని పరివర్తనం చేసే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా భారత ప్రభుత్వం రెండు దశల్లో జులై 1, 3 తేదీల్లో రూపాయి విలువను 18-19 శాతం వరకు తగ్గించి, మూల్యహీనీకరణ చేసింది.

ఆ తర్వాత సంపూర్ణ పరివర్తనం (Full Convertability) లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పురోగమన చర్యలు చేపట్టింది. 1992-93 బడ్జెట్‌లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారకరేటు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో 40 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను అధికార రేటు వద్ద, మిగిలిన 60 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద ఎగుమతిదారులు పరివర్తనం చేసుకున్నారు. 1993-94 బడ్జెట్‌లో వాణిజ్య ఖాతా లావాదేవీల ద్వారా పొందిన మారకపు ద్రవ్యాన్ని సంపూర్ణంగా (మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద) పరివర్తనం చేసుకునే అవకాశం కల్పించింది. 1994 ఆగస్టు 19 న వర్తమాన ఖాతా లావాదేవీలకు సంపూర్ణ పరివర్తనాన్ని ప్రవేశపెట్టింది.

మురుగుకి మోక్షం

- గ్రామీణ నియోజకవర్గాల్లో ఒక్కో గ్రామం ఎంపిక
- 246.04 కిలోమీటర్ల భూగర్భ కాలువల నిర్మాణం
- జిల్లాలో 17 గ్రామాలకు రూ.61.59 కోట్ల మంజూరు



గ్రామాల్లో మురుగు నీటి పారుదల వ్యవస్థ తీరిది (ఇలాంటి మురుగునీటి ఇబ్బందులు లేకుండా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తారు)

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: గ్రామాలు ప్రగతి సాధిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుంది. ఈ నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్లెల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులు మంజూరు చేస్తుండగా.. రాష్ట్రం ప్రభుత్వం నుంచి అదే తరహాలో నిధులు విడుదల చేసి అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నాయి. ఇప్పటికే చంద్రన్న బాట పేరుతో గ్రామాల్లో సీసీ రోడ్లు, అంతర్గత రహదార్ల నిర్మాణం చేపడుతున్నారు. స్వచ్ఛ భారత్ మిషన్, ఎంఎన్‌ఆర్‌ఈఈఎస్ ద్వారా గ్రామాల్లో నూరు శాతం కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి లక్ష్యాలను నిర్దేశించి ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమాలతో పల్లెలు కొత్తరూపును సంతరించుకుంటున్నాయి. ఇప్పుడు మురుగు సమస్యను తొలగించడానికి గ్రామీణ నియోజకవర్గాలో ఎంపిక చేసిన గ్రామాల్లో పూర్తి స్థాయిలో మురుగు కాలువల వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. వీటికి నిధులు సైతం విడుదలయ్యాయి.

సర్వే పూర్తి..

జిల్లాలో 19 నియోజకవర్గాలకు పట్టణ పరిధిలోని నియోజకవర్గాలను తొలగించి 17 గ్రామీణ నియోజకవర్గాల్లో ఒక్కో గ్రామాన్ని చొప్పున ఎంపిక చేశారు. వాటిలో భూగర్భ మురుగునీటి కాలువల వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఇంజినీరింగ్ అధికారులు సర్వేను కూడా పూర్తి చేశారు. వారు పంపిన సర్వే వివరాల ఆధారంగా 246.04 కిలో మీటర్ల మేర భూగర్భ మురుగు కాలువల నిర్మాణానికి రూ. 61.59 కోట్లు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇందులో 70 శాతం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు సమకూర్చగా.. 20 శాతం రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్ కమిషనర్ కన్వర్జెన్సీ నిధులు, 10 శాతం ఆయా గ్రామ పంచాయతీలు (14వ ఆర్థిక సంఘం, ఇతర నిధులు) సమకూరనున్నాయి. ఈ పనులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే పూర్తి చేసే విధంగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే ఎంపిక చేసిన గ్రామాల్లో భూగర్భ మురుగు కాలువ వ్యవస్థకు ఇంజినీరింగ్ అధికారులు సర్వే చేసి కార్యాచరణకు సిద్ధమవుతున్నారు.



గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించినా.. డ్రైనేజీ నిర్మించని వైనం

భూగర్భ మురుగుకాలువల నిర్మాణానికి ఎంపిక చేసిన గ్రామాలు ఇవే..

నియోజకవర్గం	మండలం	పంచాయతీ	ఎన్ని కిలోమీటర్లు	అంచనా విలువ (రూ.లక్షల్లో)
జగ్గంపేట	జగ్గంపేట	జగ్గంపేట	15.00	375.00
అమలాపురం	అమలాపురం	ఈదరపల్లి	15.00	375.00
అనపర్తి	బిక్కవోలు	కొమరిపాలెం	12.30	307.50
కాకినాడ (గ్రామీణం)	కాకినాడ	వాకలపూడి	15.00	383.25
కొత్తపేట	కొత్తపేట	కొత్తపేట	13.50	337.50
మండపేట	మండపేట	ద్వారపూడి	18.20	455.00
ముమ్మిడివరం	ఐ.పోలవరం	కేశనకుర్రు	15.00	375.00
పి.గన్నవరం	పి.గన్నవరం	పి.గన్నవరం	15.00	375.00
పెద్దాపురం	సామర్లకోట	అచ్చంపేట	8.00	200.00
పిఠాపురం	యు.కొత్తపల్లి	కొండెవరం	14.60	365.00
ప్రత్తిపాడు	ఏలేశ్వరం	లింగంపర్తి	15.00	375.00
రాజమహేంద్రవరం గ్రామీణం	కడియం	దుళ్ల	19.40	485.00
రాజానగరం	సీతానగరం	సీతానగరం	10.04	251.00
రామచంద్రపురం	కాజులూరు	కాజులూరు	20.00	500.00
రాజోలు	రాజోలు	రాజోలు, ఏనుగుపల్లి, కక్కలవారి (గ్రూపు)	14.00	350.00
రంపచోడవరం	రంపచోడవరం	రంపచోడవరం	11.00	275.00
తుని	తుని	తేటగుంట	15.00	375.00
మొత్తం			246.04	6159.25

తీరనున్న సమస్య..

గ్రామాల్లో ఎక్కడా మురుగు కాలువల వ్యవస్థ కానరాదు. ఎందుకంటే గ్రామ పంచాయతీల ద్వారా వచ్చే నిధులు అంతంతమాత్రమే కావడంతో నిధుల లేమితో గ్రామాల్లోని ఆవాసాల్లో ఆయా పంచాయతీల ద్వారా మురుగు కాలువలను నిర్మించడానికి అవకాశం ఉండటం లేదు. 14వ ఆర్థిక సంఘం ద్వారా వచ్చే నిధులు తాగునీరు, పారిశుద్ధ్య కార్యక్రమాలకు వినియోగించాల్సి ఉంది. వాటితో పాటు ఇటీవల సీసీ రోడ్ల నిర్మాణాలకు వినియోగించనున్నారు. గ్రామాల్లో మురుగు నీటి కాలువలు లేకపోవడంతో ఆవాసాల వద్ద నీరు నిలిచిపోయి దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారినపడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో మురుగుకాలువలను నిర్మించడానికి గ్రామాలను ఎంపిక చేసి విడతల వారీగా అన్ని గ్రామాలను మురుగు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడానికి కార్యాచరణను రూపొందిస్తున్నాయి. దీంట్లో భాగంగా జిల్లాలో మొదటి విడతగా 17 గ్రామాల్లో పూర్తి స్థాయిలో మురుగు కాలువల వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఫలితంగా ఆ గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు తీరనున్నాయి.

త్వరలోనే పనులు ప్రారంభిస్తాం..

జిల్లాలోని 17 గ్రామీణ నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో భూగర్భ మురుగు కాలువల నిర్మాణానికి రూ. 61.59 కోట్లు నిధులు మంజూరయ్యాయి. వీటికి సంబంధించి గ్రామాల్లో మురుగుకాలువల నిర్మాణానికి సెప్టెంబరు 15 లోగా అంచనాలు రూపొందించి పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీర్‌కు పంపించాం. అక్కడ నుంచి సాంకేతిక మంజూరు వచ్చిన వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటాం.

-చిరంజీవి, సూపరింటెండెంట్ ఇంజినీరు, పంచాయతీరాజ్ శాఖ


కాకినాడ కార్పొరేషన్‌లో తెదేపాదే విజయం

ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

పెద్దాపురం, న్యూస్‌టుడే: కాకినాడ కార్పొరేషన్‌ను తెలుగుదేశం హస్తగతం చేసుకోవడం ఖాయమని ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. బుధవారం ఉదయం పెద్దాపురం సుధాకాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ తెలుగుదేశం 35, భాజపా 5 కలిపి సుమారు 40 వార్డుల్లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారన్నారు. నంద్యాల ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్కడ చేసిన అభివృద్ధి కారణమన్నారు. సామర్లకోట నుంచి పెద్దాపురం రహదారి విస్తరణకు సంబంధించి విద్యుత్తు స్తంభాలు అవరోధాలుగా ఉన్నందున వాటిని పక్కకు మార్చడానికి డబ్బులు చెల్లించామని, త్వరలో మారుస్తారన్నారు. రహదారి విస్తరణకు తాగు నీటి పైపులైన్లు అడ్డంకులు వస్తే పాతవాటిని అలాగే ఉంచి నూతన పైపులైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రహదారులకు రెండు పక్కల పాదచారులు నడవడానికి ఫుట్‌పాత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. పెద్దాపురం ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయం నూతన భవనాల నిర్మాణానికి నిధులు వచ్చాయని, వాటికి టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. పెద్దాపురం రైతు బజార్ ఎదురుగా ఉన్న తితిదే కల్యాణ మండపాన్ని మరమ్మతులు చేయడానికి సుమారు రూ.15 లక్షలు మంజూరు చేశారన్నారు. దీనిని మరమ్మతులు చేయించి నిర్వహణ బాధ్యతలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తామన్నారు. పెద్దాపురం మండలం ఆనూరు, సీబీ దేవం, కట్టమూరు, కొండపల్లి గ్రామాల్లో ఇళ్లపట్టాలు ఇవ్వడంతోపాటు వారికి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, ఇందుకు రూ.15 వేలు రుణంగా అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ రాజాసూరిబాబురాజు, వైస్ ఛైర్మన్ కొరిపూరి రాజు, పట్టణ తెదేపా అధ్యక్షుడు రంధి సత్యనారాయణ, మన్యం చంద్రరావు, అడబాల కుమారస్వామి, మట్టే శ్రీను పాల్గొన్నారు.

మేయరు పీఠం మాదే: ఎంపీ తోట

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థ మేయరు పీఠాన్ని తెదేపా కైవసం చేసుకోవటం ఖాయమని ఎంపీ తోట నరసింహం అన్నారు. సిద్ధార్థనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత మూడేళ్ల కాలంలో తెదేపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అన్నివర్గాల ప్రజల ఆదరణ చూరగొన్నాయన్నారు. నంద్యాల ప్రజలు ఇచ్చిన తీర్పు మాదిరిగానే కాకినాడ వాసులు కూడా తెదేపాను ఏకపక్షంగా గెలిపించనున్నారని నరసింహం అన్నారు. గత 15 రోజులుగా నగరంలో 48 డివిజన్లలో తెదేపా నాయకులు, కార్యకర్తలు సాగించిన ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. వైకాపా నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా నగర ప్రజలు తెదేపాకే ఓటేశారని వివరించారు. ఈ ఎన్నికల్లో వైకాపా సింగిల్ డిజిట్ ఫలితాలకు పరిమితం కానుందని నరసింహం జోస్యం చెప్పారు.



ఆలమూరులో మట్టితో చేసిన గోవిందరాజస్వామి విగ్రహం చుట్టూ రూ.5 లక్షల కరెన్సీ నోట్లతో అలంకరించిన చిత్రం

రూ.5 లక్షల కరెన్సీ నోట్లతో అలంకరణ

ఆలమూరు, న్యూస్‌టుడే: ఆలమూరులోని రథం గుడి వీధిలో మట్టితో చేసిన గోవిందరాజస్వామి విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ విగ్రహం చుట్టూ రూ. 5 లక్షల కరెన్సీ నోట్లతో అందంగా అలంకరించారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఆకట్టుకునేలా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యజ్యోతిని ఆకాశంలోకి వదిలారు. బాణసంచా కాల్పులు ఆకట్టుకున్నాయి. వేల సంఖ్యలో భక్తులు కరెన్సీ నోట్లతో అందంగా అలంకరించిన మండపాన్ని, మట్టితో చేసిన గోవిందరాజస్వామి విగ్రహాన్ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.